## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:362 | గురువారం సెప్టెంబర్ 10,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే లైన్లకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

దేశవ్యాప్తంగా పలు రైల్వే కారిడార్లలో నాలుగు లైన్ల నిర్మాణం చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం 8 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. దక్షిణాదిలో 5, ఉత్తరాదిలో 3 ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక పరిధిలో ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు రాబోతున్నాయి.



2లో..

## ఎంత ధైర్యం.. మేం చెప్పాక కూడా నోటీసులా:

- కాక్రోచ్ జనతాపార్టీ నిరసనల్లో పాల్గొన్న విద్యార్థికి గ్రేటర్ నోయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసులు ఇవ్వడంపై సుప్రీంకోర్టుఆగ్రహం వ్యక్తంచేసింది.



2లో..

### 22ఏపై శాసనసభలో చర్చ ఎప్పుడు?: ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



2లో..


### తిరుమల నడక దారిలో చిరుత సంచారం.. భయాందోళనలో భక్తులు



2లో..

# స్పీకర్‌పై దూషణ, అంటరానితనం ఘటనలపై సమగ్ర విచారణ: సీఎం రేవంత్

- కుల వివక్ష, అణచివేతను ఉపేక్షించడం: రేవంత్
- దళిత స్పీకర్‌ను దూషించిన వారిని చట్టపరంగా శిక్షిస్తాం
- సెప్టెంబర్ 6 నుంచి జరిగిన వరుస ఘటనలపై విచారణ
- విచారణాధికారిగా జాయింట్ కమిషనర్ విజయ్‌కుమార్
- అంటరానితనం కలిగించిన వారిపై కఠిన చర్యలు



శాసనసభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

మిగతాది 2లో

హైదరాబాద్: దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఘోరమైన పదంతో దూషించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజకీయంగా ఎన్ని విభేదాలైనా ఉండొచ్చు.. కానీ తల్లిని అవమానిస్తారా? అని ప్రశ్నించారు. కుల వివక్ష, అణచివేతను తమ ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. స్పీకర్‌పై దూషణ, ఎర్రవల్లిలో దళితులు నడిచారని రోడ్డును శుద్ధి చేసిన ఘటనలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని తీవ్రంగా పరిగణిస్తున్నామను.. అంటరానితనం సహా సెప్టెంబర్ 6 నుంచి జరిగిన వరుస ఘటనలపై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు.

### 'దళితులను అవమానించడమే వారి భావజాలం'

– మంత్రి సీతక్క

కసబ్ వంటి ఉగ్రవాదులకు, స్పీకర్‌ను తిట్టిన వారికి తేడా లేదు. స్పీకర్‌కు క్షమాపణలు చెప్పి తప్పును సరిదిద్దుకోవాలని అన్ని పార్టీలు సూచించాయి. దళిత సభాపతిని అవమానించినందుకు అందరి మనోభావాలు దెబ్బతిన్నాయి. స్పీకర్‌ను దూషించడాన్ని ఖండిస్తూ దళితులు ధర్నాలతో నిరసన తెలిపారు. కేసీఆర్ క్షమాపణ చెప్పకుండా మరో కుట్రకు ఆదేశించారని సీఎం రేవంత్ ఆరోపించారు.

# వచ్చే మార్చి నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తాం: సీఎం చంద్రబాబు

'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో సీఎం కీలక వ్యాఖ్యలు

- రెవెన్యూ శాఖపై ఉన్న అవినీతి అపవాదును తొలగిస్తున్నాం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం
- భూములకు భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- అత్యాధునిక సాంకేతికతతో పాస్‌బుక్‌లు జారీ
- ఇప్పటివరకు 36 లక్షల మందికి పాస్‌బుక్‌లు అందజేత
- వచ్చే మార్చిలోపు 56 లక్షల మందికి పాస్‌బుక్‌లు
- ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు



2లో..

## మాపై పోలీసుల దాడి,

- రాష్ట్ర శాంతిభద్రతల పరిస్థితిని గవర్నర్‌కు వివరించాం
- కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి అమలు చేయలేదని ఆరోపణ
- వెయ్యి రోజులైనా హామీలు నెరవేర్చలేదని విమర్శ
- రైతుబంధు, రైతుబీమాపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్



2లో..






## అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్

హైదరాబాద్: బీఆర్ఎస్ సభ్యులను తెలంగాణ అసెంబ్లీ సెషన్ ముగిసే వరకు సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు సిఫారసు మేరకు కేటీఆర్, హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, ప్రశాంత్‌రెడ్డి, మర్రిరాజశేఖర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, విజయుడు, జగదీశ్‌రెడ్డి, అనిల్ జాదవ్, సుధీర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, కోవా లక్ష్మి, సునీత లక్ష్మారెడ్డిని స్పీకర్ సస్పెండ్ చేశారు.




2లో..

## గరువు పల్లవపాలెం, 12వ వార్డు రహదారి సమస్య పరిష్కరించాలి

**మొగల్తూరు సెప్టెంబర్ 9 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని రహదారి చాలా కాలంగా అధ్వాన్నంగా ఉంది. రహదారిపై అనేక గుంతలు ఏర్పడి, వర్షం పడిన సమయంలో గుంతల్లో నీరు నిలిచిపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, వృద్ధులు మరియు విద్యార్థులు ఈ రహదారిపై ప్రయాణించేటప్పుడు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. వర్షపు నీరు సక్రమంగా వెళ్లేందుకు డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో రోడ్డుపై నీరు ఎక్కువసేపు నిలిచిపోతోంది. దీనివల్ల రహదారి మరింత దెబ్బతింటోంది. కావున సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించి, రహదారిపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చి, అవసరమైన చోట రోడ్డు మరమ్మతులు/కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టి, వర్షపు నీరు నిల్వ కాకుండా సరైన డ్రైనేజీ సౌకర్యం ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాము. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి, రహదారిని ప్రయాణానికి అనుకూలంగా మార్చాలని కోరుతున్నాము.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి:-ఎస్ఐ బాలకృష్ణ





**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 09: డిండి :-**

త్వరలో నిర్వహించుకోబోయే గణేష్ ఉత్సవాలను మండల వ్యాప్తంగా శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ బాలకృష్ణ అన్నారు.నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై బాలకృష్ణ బుధవారం మండల గణేష్ ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు,సభ్యులకు సమావేశం నిర్వహించి పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ గణేష్ మండల ఆర్గనైజర్లు తప్పనిసరిగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.డీజే సౌండ్స్ కు అనుమతి లేదని,పెట్టవద్దని హెచ్చరించారు.రోడ్లపై మంటపాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగజేయవద్దని కోరారు.శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, మండలంలోని ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు,సభ్యులు తగిన చర్యలు చేపట్టి శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిండి మరియు మండలంలోని పలువురు ఆర్గనైజర్లు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్

మొదటిపేజీ తరువాయి

మూడో రోజు సభ ప్రారంభమైన వెంటనే వియ్ వాంట్ జస్టిస్ అంటూ బీఆర్ఎస్ సభ్యులు సభా కార్యకలాపాలకు అడ్డు తగిలారు. దీంతో వారిని సభ నుంచి సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించారు. సస్పెన్షన్ అనంతర స్పీకర్‌ను కలిసేందుకు వెళ్లిన బీఆర్ఎస్ సభ్యులను మార్షల్స్ అడ్డుకున్నారు.

సభాపతికి చేయాల్సిన అవమానాలన్నీ బీఆర్ఎస్ నేతలు చేశారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. "అవమానాలు కొనసాగించే పరిస్థితి మానుకోవాలని కోరుతున్నా. సభాపతి సూచన చేస్తే వాదన పెట్టుకోకుండా సభ సజావుగా నడిచేలా చూడాలి. వెల్‌లోకి వచ్చి చేయాల్సిన అవమానాలన్నీ చేసి.. స్పీకర్‌పై సవాల్ విసురుతున్నారు. ఆత్మగౌరవానికి భంగం కలిగించే ప్రయత్నం చేయొద్దు. విభజన తీసుకురావడానికి మరో ప్రయత్నం మంచిది కాదు. సభాపతితో పాటు వారి తల్లిని దూషిస్తే నిరసనలు తెలిపారు. నిరసనలో భాగంగా దళితులు రోడ్డుపై నడిచారని పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. పసుపు నీటితో శుద్ధి చేసి అవమానించడమే కాకుండా న్యాయం కావాలంటున్నారు. న్యాయం కావాల్సింది.. బలహీనవర్గాలు, దళిత, గిరిజనులకు. మీ చేతుల్లో అవమానానికి గురవుతున్న ప్రజలకు న్యాయం కావాలి. విపక్ష నేతల ఆగడాలు, అవమానాలను ప్రభుత్వం సంయమనంతో భరిస్తోంది. రాష్ట్రాన్ని విపక్ష నేతలు ఏం చేయాలనుకుంటున్నారు. దొరతనం పోకడలను భరించడానికి రాష్ట్రం సిద్ధంగా లేదు" అని భట్టి విక్రమార్క అన్నారు.

## తిరుమల నడక దారిలో చిరుత సంచారం.. భయాందోళనలో భక్తులు

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమల్(అతీబఝిశ్రీఖ)లో చిరుత సంచారం కలకలం రేపింది. అలిపిరి నడక మార్గంలో 7వ మైలు దాటిన తర్వాత మండపం ప్రాంతంలో చిరుతను చూసి భక్తులు భయాందోళనకు గురయ్యారు. రెండు రోజుల క్రితం మధ్యాహ్నం 3 గంటల సమయంలో నరసింహస్వామి ఆలయం సమీపంలో చిరుత సంచరించినట్లు భక్తులు చెబుతున్నారు. ఈ సంఘటనతో నడకమార్గంలో భక్తులు భయపడి వెనుదిరిగినట్లు సమాచారం. చిరుత సంచరిస్తున్న విషయం తెలుసుకున్న తితిదే (ఖణ) విజిలెన్స్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. భక్తుల భద్రత దృష్ట్యా నడక మార్గంలో గుంపులుగా మాత్రమే అనుమతిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ పెంచారు. భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## స్పీకర్‌పై దూషణ, అంటరానితనం ఘటనలపై సమగ్ర విచారణ: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఘోరమైన పదంతో దూషించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజకీయంగా ఎన్ని విభేదాలైనా ఉండొచ్చని.. కానీ తల్లిని అవమానిస్తారా? అని ప్రశ్నించారు. కుల వివక్ష, అణచివేతను తమ ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. స్పీకర్‌పై దూషణ, ఎర్రవల్లిలో దళితులు నడిచారని రోడ్డును శుద్ధి చేసిన ఘటనలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని తీవ్రంగా పరిగణిస్తున్నామని.. అంటరానితనం సహా సెప్టెంబర్ 6 నుంచి జరిగిన వరుస ఘటనలపై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు.

"కసబ్ వంటి ఉగ్రవాదులకు, స్పీకర్‌ను తిట్టిన వారికి తేడా లేదు. స్పీకర్‌కు క్షమాపణలు చెప్పి తప్పును సరిదిద్దుకోవాలని అన్ని పార్టీలు సూచించాయి. దళిత సభాపతిని అవమానించినందుకు అందరి మనోభావాలు దెబ్బతిన్నాయి. స్పీకర్‌ను దూషించడాన్ని ఖండిస్తూ దళితులు డప్పులతో నిరసన తెలిపారు. ఎక్కడ కుట్ర జరిగిందో.. అక్కడ డప్పు మోగించి వాళ్లు నిరసన చేపట్టారు. ఫాంహౌస్‌కు చాలా దూరంలో డప్పు కొట్టారే తప్ప.. ఎవరినీ తిట్టలేదు, దాడి చేయలేదు. దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని మాత్రమే వారు కోరారు. కేసీఆర్ (ఖజ=) క్షమాపణ చెప్పకుండా మరో కుట్రకు ఆదేశించారు. సంధ్యారావు అనే నాయకురాలికి చెప్పి ఆ ప్రదేశాన్ని శుద్ధి చేయించారు. కేసీఆర్ ఆదేశాల మేరకే శుద్ధి చేశామని సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేశారు. పదేళ్లు సీఎంగా ఉన్న.. విజ్ఞత కలిగిన నాయకుడు ఇలా చేస్తారా?శుద్ధి చేయాల్సింది నేలను కాదు.. తరతరాలుగా వాళ్ల మనసుల్లో ఉన్న కుళ్లు, అంతరాలను శుద్ధి చేయాలి. దళితులు నడిచారని నేలను శుద్ధి చేయించిన దొర అహంకారాన్ని శుద్ధి చేయాలి.

దళితులను అవమానించిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షిస్తాం. సెప్టెంబర్ 6న ఫాంహౌస్‌లో భేటీ మొదలుకొని ఆ తర్వాత జరిగిన వరుస ఘటనలపై సమగ్ర విచారణ జరిపిస్తాం. అంటరానితనం ప్రదర్శించిన వారిపై చర్యలకు ఆదేశిస్తున్నాం. కుట్రలు చేసిన వారిని, అమలు చేసిన వారిని కోర్టు ముందు దోషులుగా నిలబెడతాం. ఈ ఘటనలపై విచారణకు విచారణాధికారిగా హైదరాబాద్ జాయింట్ కమిషనర్ విజయ్‌కుమార్‌ను నియమిస్తున్నాం. అసెంబ్లీ వద్ద మహిళలను ఇబ్బందిపెట్టిన ఘటనపైనా విచారణ చేపడతాం. విధుల్లో ఉన్న వారిపై జరిగిన దాడుల వివరాలను కూడా సేకరిస్తాం. ఎక్కడో ఉంటూ సూచనలు చేసిన వారు, అమలు చేసిన వారిపైనా సమగ్ర విచారణ చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షించేలా చర్యలు తీసుకుంటాం. రాజకీయాలకు అతీతంగా కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరముంది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## చంద్రబాబుకు అండగా నిలిచిన తెలుగుజాతికి మరోసారి కృతజ్ఞతలు: మంత్రి లోకేశ్

అమరావతి: మూడేళ్ల క్రితం ఇదే రోజు.. రాజకీయ కక్ష సాధింపులకు తెరలేపిన గొడ్డలి పార్టీ చంద్రబాబు ని అక్రమ కేసులో అరెస్ట్ చేసి, అర్ధరాత్రి నిర్బంధించి 53 రోజుల పాటు జైల్లో పెట్టిందని మంత్రి నారా లోకేశ్ (ఛీఖీఖ వాశీనివంష్ట్ర)ధ్వజమెత్తారు. అధికారం అడ్డుపెట్టుకొని అక్రమ కేసులతో చంద్రబాబును వేధించినా.. ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి మాత్రం 'నిజం గెలవాలి' అంటూ ఆయనకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. చివరకు కక్ష సాధింపు రాజకీయాలు, కుట్రలు, అక్రమ కేసులకు న్యాయస్థానాలే చెక్ పెట్టాయని, చంద్రబాబు నిర్బంధం నుంచి బయటకు వచ్చారని తెలిపారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో తెదేపా ఎన్ఆర్ఐ విభాగం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లోకేశ్ హాజరై మాట్లాడారు. నాటి చీకటి రోజుల్లో చంద్రబాబుకు అండగా నిలిచిన ప్రతి తెలుగువాడి మద్దతును ఎప్పటికీ మర్చిపోలేమని కృతజ్ఞతలు తెలిపారు. నాటి చీకటిని చీల్చుకుని నిజం గెలిచిన విజయానికి ప్రతీకగా ఇవాళ సాయంత్రం 53 దీపాలు, కొవ్వొత్తులు వెలిగించాలని పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలని, రాష్ట్ర ప్రయోజనాల కోసం మరింత క్రియాశీలంగా పనిచేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనను ప్రపంచవ్యాప్తంగా ఎండగట్టి ప్రజలను చైతన్యపరచడంలో ఎన్ఆర్ఐలు కీలక పాత్ర పోషించారని చెప్పారు. రాష్ట్రాన్ని కాపాడుకునే క్రమంలో ప్రవాసాంధ్రులు 'మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్'గా నిలిచారని, కూటమి విజయానికి వారి సహకారం ఎంతో కీలకమన్నారు. 2024 ఎన్నికల్లో సాహసోపేత నిర్ణయాలతో ముందుకు వెళ్లామని, పార్టీ తరఫున డాక్టర్లు, పోస్ట్‌గ్రాడ్యుయేట్లు, పట్టభద్రులతో పాటు ఆరుగురు ప్రవాసాంధ్రులకు కూడా టికెట్లు ఇచ్చామని గుర్తుచేశారు. ప్రపంచంలో ఏ మూలన తెలుగువారికి ఇబ్బంది వచ్చినా వారిని రక్షించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ స్పష్టం చేశారు.

# శ్రీవారి భక్తులకు ఎల్ఐసీ ద్వారా బీమా..

అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు వివరించారు. సెప్టెంబర్ 15న రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు.

"శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు బీమా సౌకర్యం కల్పించాలని నిర్ణయించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా తిరుమలలో సహజ మరణానికి రూ.2లక్షల బీమా వర్తిస్తుంది. ఈ పథకం కోసం ఎల్ఐసీ సంస్థకు తితిదే నిధుల నుంచి రూ.2.12 కోట్లు చెల్లించేందుకు ఆమోదం తెలిపాం. ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబీకులకు బీమాను రూ.3లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాం. జూూ/చీూూ పెన్షనర్లు, వారి కుటుంబాలకు జుఎఖీ సౌకర్యం కల్పిస్తూ రూ.2 కోట్ల యాజమాన్య వాటాకు పాలకమండలి అంగీకారం తెలిపింది.

శ్రీవారి పోటులో లడ్డూల తయారీని మరింత వేగవంతం చేసేందుకు 400 మంది అదనపు అవుట్‌సోర్సింగ్ వర్కర్ పోస్టుల కోసం ప్రభుత్వ అనుమతికి ప్రతిపాదనలు పంపుతున్నాం. తితిదేలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న 48 మంది ఉద్యోగుల వేతనాలను పెంచాలని నిర్ణయించాం. నారాయణవనం శ్రీపద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారి పద్మపీఠానికి బంగారు తాపడం ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. చెన్నైలోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ధ్వజస్తంభం, బలిపీఠానికి బంగారు తాపడం కోసం రూ.17.05 కోట్లకు పాలకమండలి ఆమోదం తెలిపింది" అని బీఆర్ నాయుడు వెల్లడించారు.

## 22ఏపై శాసనసభలో చర్చ ఎప్పుడు?: ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: శాసనసభలో 22ఏపై ఎప్పుడు చర్చ చేపడతారో చెప్పాలని.. అప్పటి వరకూ తమ ఆందోళన కొనసాగుతుందని భాజపా (దీజ్రీూ) శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. సభలో లేని సభ్యులను స్పీకర్ సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. ఏ నిబంధనల ప్రకారం సస్పెండ్ చేశారని ప్రశ్నించారు. బీఏసీ సమావేశంలో చెప్పిన విధంగా సభ నడపాలన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని.. వాటిపై చర్చించాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌ను పునఃసమీక్షించాలని, వారు సభకు వచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, 22ఏ తదితర అంశాలపై సభలో చర్చించాలన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే లైన్లకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు క్యాబినెట్ నిర్ణయాలు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఈ నాలుగు రాష్ట్రాల్లోని 17 జిల్లాల పరిధిలో నాలుగు లైన్ల రైల్వే నెట్‌వర్క్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.10,021కోట్లుగా కేంద్రం పేర్కొంది. 2029-30 నాటికి వీటిని పూర్తి చేయాలని ప్రణాళిక వేసింది. ఈ మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులతో దక్షిణాదిలో 2,121 గ్రామాలకు రైలు మార్గం అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది.

ఎంత ధైర్యం.. మేం చెప్పాక కూడా నోటీసులా: సుప్రీంకోర్టు ఆగ్రహం

దక్షిణాదిలో ప్రాజెక్టులు ఇవే..

రూ.2,419 కోట్లతో ఘట్‌కేసర్-కాజీపేట మధ్య 110 కిలోమీటర్ల పొడవైన నాలుగో లైన్ నిర్మాణం

అరక్కోణం-రేణిగుంట సెక్షన్‌లో 77 కిలోమీటర్ల పొడవుతో 3,4 లైన్ల నిర్మాణం

వైట్‌ఫీల్డ్-బంగారుపేట మధ్య 47 కిలోమీటర్ల పొడవుతో 3, 4 లైన్ల నిర్మాణం

159 కిలోమీటర్ల మేర సేలం-కరూర్-దుండిగల్ డబ్లింగ్

147 కిలోమీటర్ల మేర హోసూర్-ఒమలూరు డబ్లింగ్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

# ఎంత ధైర్యం.. మేం చెప్పాక కూడా నోటీసులా:

మొదటిపేజీ తరువాయి

కాంక్రోచ్ జనతాపార్టీ నిరసనల్లో పాల్గొన్న విద్యార్థికి గ్రేటర్ నోయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసులు ఇవ్వడంపై సుప్రీంకోర్టుఆగ్రహం వ్యక్తంచేసింది. "ఆ నోటీసులు ఎలా ఇస్తారు. దేశవ్యాప్తంగా ఏ విద్యార్థిపైనా బలవంతపు చర్యలు వద్దని ఇప్పటికే మా ఆదేశాల్లో స్పష్టంగా చెప్పాం. అయినా నోటీసులు ఇవ్వడానికి మేజిస్ట్రేట్‌కు ఎంత ధైర్యం" అని న్యాయస్థానం ప్రశ్నించింది.

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో దిల్లీ సహా పలు ప్రాంతాల్లో విద్యార్థులు నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో దేశంలో పలుచోట్ల విద్యార్థులపై నమోదైన కేసులను సుప్రీంకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఆర్టికల్ 142 కింద విస్తృత అధికారాలను ఉపయోగించి ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసింది.

కాగా.. ప్రభుత్వ వ్యతిరేక సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిరసనలో పాల్గొనాలని విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారంటూ గ్రేటర్ నోయిడా (+తీమ్‌వతీ చీశీఱఖు) విద్యార్థికి సెప్టెంబర్ 4న నోటీసులు జారీ అయ్యాయి. తర్వాత రోజు అధికారులు ఆ నోటీసులు వెనక్కి తీసుకున్నారు. ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జోక్యం చేసుకోవాలని సీనియర్ న్యాయవాది బిశ్వజిత్ భట్టాచార్య కోరిన నేపథ్యంలో.. న్యాయస్థానం స్పందించింది.

## వచ్చే మార్చి నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తాం: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

మాచవరం: వచ్చే మార్చి నాటికి రాష్ట్రంలో భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పరిధి మాచవరంలో 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. గతంలో రెవెన్యూశాఖలో డబ్బులు ఇవ్వకపోతే పని జరగదు అనే అపవాదు ఉంది. ఆ అపవాదును మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. అన్ని సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చాక.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. గత ప్రభుత్వంలో నేరాలు ఘోరాలు చేశారు. భూములకు భద్రత ఇవ్వడమే కూటమి ప్రభుత్వం అజెండా. పటిష్టంగా రీసర్వే చేసి.. అత్యుత్తమ టెక్నాలజీతో పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఇచ్చే పట్టాదారు పాస్‌పుస్తకాలు ఎవరూ మార్చలేరు. ఇప్పటివరకు 36 లక్షల మందికి పాస్ బుక్‌లు ఇచ్చాం... వచ్చే మార్చి లోపు 56 లక్షల మందికి అందజేస్తాం. పాలన అంటే సచివాలయంలో ఉండటం కాదు. ప్రజల వద్దకు వచ్చి కష్టసుఖాలు తెలుసుకొని పాలసీలు తెచ్చి న్యాయం చేయాలి. ఓటు వేసి గెలిపించిన ప్రజలతో మాట్లాడేందుకే నా పర్యటనలు. పేదల సేవలో పునీతమయ్యేందుకు సూపర్ సిక్స్ సహా సంక్షేమ పథకాలు. ప్రజలంతా గౌరవప్రదంగా జీవించే వరకూ ప్రభుత్వం అండగా ఉంటుంది. పీ4 పథకం తెచ్చి పేదలను ఆదుకునే కార్యక్రమం చేపట్టాం. పిల్లలే సంపద.. పిల్లలు లేకపోతే యంత్రాలకు సేవ చేయాల్సి వస్తుంది.

విలువలతో కూడిన రాజకీయం చేయాలనే ఆలోచనతో ఫ్యామిలీ బిజినెస్ ఏర్పాటు చేశా. మూడేళ్ల క్రితం ఇదే రోజు నంద్యాలలో మీటింగ్ నుంచి వస్తుంటే అరెస్ట్ చేశారు. ఏ కేసులో అరెస్టు చేస్తున్నారని అడిగితే చెప్పలేదు. 53 రోజులు రాజమహేంద్రవరం జైలులో ఉన్నాను. నేను జైలులో ఉన్నప్పుడు పవన్ కల్యాణ్ వస్తే ఇబ్బంది పెట్టారు. ఇబ్బందులను ఎదుర్కొని నన్ను కలిశారు. కోనసీమ అంటే బాలయోగి గుర్తుకు వస్తారు. ప్రజల జీవితాలు బాగుపడాలనే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. నాలుగో శనివారం వస్తే పేదల ఆరోగ్యం గుర్తుకు వస్తుంది. గత ప్రభుత్వం ప్రజల జీవన విధానాన్ని అస్తవ్యస్థం చేసింది" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు వాసంశెట్టి సుభాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు సీఎం చేతులమీదుగా పట్టాదారు పాస్ బుక్‌లు అందజేశారు.

# మాపై పోలీసుల దాడి,

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: రాష్ట్రంలో శాంతి భద్రతలు, ఇతర అంశాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని బీఆర్ఎస్ (దీ=ూ) కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్(ఖు=) తెలిపారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. " రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను గవర్నర్‌కు వివరంగా తెలిపాం. వంద రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామని అరచేతిలో స్వర్గం చూపారు. అన్ని వర్గాలకు డిక్లరేషన్లు, బాండ్ పేపర్లు, అఫిడవిట్ల పేరిట 420 హామీలు ఇచ్చారు. ప్రజలకు హామీలు గుప్పించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వంలోకి వచ్చి వెయ్యి రోజులైనా హామీలు అమలు చేయలేదని గవర్నర్‌కు వివరించాం. రైతుబంధు కింద గతంలో రూ.73వేల కోట్లు ఇస్తే.. ఇప్పుడు కనీసం యూరియా కూడా ఇవ్వట్లేదని తెలిపాం. రైతు బీమా ఎగ్గొట్టి రైతులకు ధీమా లేకుండా చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగులను ఏ విధంగా మోసం చేశారో వివరించాం. పార్లమెంట్‌కు రాహుల్‌గాంధీ వెళ్లినట్లే మేం కూడా నల్లరంగు టీషర్టులు వేసుకుని వెళ్లాం. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై నిరసన తెలిపేందుకు అసెంబ్లీకి వెళ్లాం. ఎమ్మెల్యేలపై పోలీసులు ఎలా దాడి చేశారో గవర్నర్‌కు ఆధారాలు చూపాం. సబితపై పోలీసుల దాడి, అవమానంపై గవర్నర్‌కు ఆధారాలు సమర్పించాం. మాపై దాడులు చేసి... మాపైనే కేసులు పెట్టారని గవర్నర్‌కు వివరించాం. దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు కాలేదు" అని వివరించారు.

## ఘనంగా ముష్టికుంట్లలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, బుధవారం, సెప్టెంబర్ 9:-**

అలింకో సంస్థ మరియు సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ ఖమ్మం వారు బోనకల్లు మండలంలోని ముష్టికుంట్ల భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకారణాల పంపిణీకై ప్రత్యేక శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ శిబిరంను జిల్లా ఐఈ సీఎంవో ప్రవీణ్ కుమార్, ఎంఈఓ పుల్లయ్య, గ్రామ సర్పంచ్ నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించారు. ఐదు మండలాలకు (ఎర్రుపాలెం, మధిర, బోనకల్లు, చింతకాని, వైరా ) చెందిన దివ్యాంగ విద్యార్థులకు ఈ శిబిరం ను నిర్వహించారు. ఐఈ సిఎంఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యం శారీరక, మానసిక, వినికిడి, దృష్టిలోపాలు ఉన్న 18 సంవత్సరాల లోపు దివ్యాంగ విద్యార్థులను గుర్తించి వారి అవసరాలకు తగిన ఉపకరణాలను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో ఎంపిక చేసిన వారికి జనవరి లేదా





ఫిబ్రవరిలో ప్రత్యేక కార్యక్రమంలో ఉపకరణాల పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ శిబిరం లక్ష్యం దివ్యాంగ విద్యార్థుల చదువుకు, వారి స్వయం సమృద్ధికి తోడ్పడడమే అని, అర్హులైన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎంఈఓ పుల్లయ్య మాట్లాడుతూ... అలింకో సంస్థకు చెందిన నిపుణులైన వైద్యులు, సాంకేతిక బృందం విద్యార్థులను పరిశీలించి వారికి అవసరమైన ఉపకరణాలను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. వీరికి వీల్ చైర్లు, త్రిచక్ర వాహనాలు, వినికిడి యంత్రాలు, ఖాళీ జైపర్లు, బ్రెయిలీ కిట్లు, వైట్ స్టిక్స్, ప్రత్యేక సాధనాలు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.... అలింకో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ శిబిరంకు వచ్చిన విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు తగిన సౌకర్యాలు, భోజన ఏర్పాట్లను హైస్కూల్ హెడ్మాస్టర్ భాగ్యలక్ష్మి, ఐఈ ఆర్పి పుల్లారాణి పరిశీలించడం జరిగింది. నమోదు ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా మండలాల వారీగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, కౌంటర్ల వద్ద ఐఈ ఆర్పీలను, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లను కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమం శిబిరంలో ఐదు మండలాల నుండి ఉచిత సహాయ ఉపకరణాల కోసం 103 మంది నమోదు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఐఈ ఆర్పిలు, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్, ఫిజియోథేరపిస్టులు, కేర్ గీవర్లు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన సమస్యల్ని లేవనెత్తకుండా ఎమ్మెల్యే సస్పెన్షన్ సిగ్గుచేటు మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 10**

బి ఆర్ ఎస్ ఏమ్మెల్యే సస్పెన్షన్ సిగ్గు చేటు
ప్రజల పక్షాన సమస్యలు లేవనెత్తే అవకాశం లేకుండా చేయడం హేయమైన చర్య
420 హామీలు నెరవేర్చే వరకు
22 ఏ జాబితా నుంచి ప్రజల భూములను తొలగించే వరకు పోరాడుతాం: కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు 420 హామీలను, ఆరు గ్యారంటీలను ఆశ చూపి అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చి వెయ్యి రోజులైనా పూర్తి చేయకపోవడాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష బి ఆర్ ఎస్ శాసన సభ్యులను సస్పెండ్ చేయడం సిగ్గు చేటు. అలవి కాని హామీలతో ప్రజలను మోసం చేయడమే కాకుండా హామీలను నెరవేర్చాలని పట్టు పట్టిన ప్రతిపక్షాల పార్టీ శాసన సభ్యులను మొదటి రోజు సభలోకి రాకుండా అడ్డుకున్నారు. మరుసటి రోజు తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసిఆర్ చావును కోరుతూ ఏకంగా షాద్ నగర్ కాంగ్రెస్ ఏమ్మెల్యే చేత ప్రకటన చేపించి కేసిఆర్ వ్యవసాయ క్షేత్రంపైకి కాంగ్రెస్ నాయకులను ఉసిగొలిపి రాక్షసానందం పొందారు. మూడో రోజైనా ప్రజా సమస్యలపై చర్చిస్తారని, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న 22 ఏ సమస్యలపై చర్చించేందుకు వెళితే ఏకంగా సభ నుంచి సస్పెండ్ చేశారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అరాచకాన్ని సృష్టిస్తూ ప్రజల సమస్యలు సభ దృష్టికి రాకుండా ఏకపక్షంగా హక్కులను హరిస్తుంది. రాజ్యాంగ హక్కులను కూడా కాలరాస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి పతనం మొదలైంది. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బి ఆర్ ఎస్ పార్టీ పోరాడుతుంది. ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదు. ప్రజల కోసం పోరాడుతాం. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిత్యం ప్రభుత్వ వైఖరిని ఎండగడతాం.

### ఒక్కటైనా బీజేపీ, కాంగ్రెస్ ....

దేశంలో ఒకరిపై ఒకరు పోరాడుతూ రాష్ట్రంలో మాత్రం బీజేపీ కాంగ్రెస్ పార్టీలు లోపాయకారి ఒప్పందంతో
బి ఆర్ ఎస్ పార్టీని టార్గెట్ చేస్తున్నాయి. ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బీజేపీ ప్రభుత్వంతో అంటకాగుతూ బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడం సిగ్గు చేటు. రెండు పార్టీలు ఒక్కటై బీఆర్ఎస్ పార్టీ శాసన సభ్యులను సస్పెండ్ చేసి ఇద్దరు కలిసి సభలో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా అడ్డుకుంటున్నాయి. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు తప్పకుండా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గుణపాఠం చెపుతారు.

### సభలో లేనివారిని కూడా సస్పెండు ఎలా చేస్తారు...

బుధవారం సభకు రాని బీఆర్ఎస్ శాసన సభ్యులను కూడా సస్పెండు చేయడం విడ్డూరంగా ఉంది. అసలు సభను నిర్వహిస్తుంది కాంగ్రెస్ పార్టీనా కాంగ్రెస్ ప్రభుత్వమా లేక స్పీకర్ గారే సభను నడుపుతున్నారా అనే అనుమానం కలుగుతోంది. సభకు రాకున్నా కూడా సభ లోని సభ్యులతో పాటు సభలో లేని సభ్యులని కూడా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం ద్వారా రాష్ట్రంలో గుడ్డి దర్బార్ నడుస్తుందనేది రుజువయ్యింది అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు..

## తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం అధ్యక్షులుగా జక్కుల రామారావు

**•ఏకగ్రీవంగా ఎన్నిక.. పలువురు నాయకుల అభినందనలు**

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, బుధవారం, సెప్టెంబర్ 9:**

తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం నూతన రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా జక్కుల రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లోని రాజబహదూర్ గౌర్ హాల్, మద్దుంభవన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు.
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, తెలంగాణ రాష్ట్ర



కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కుల సాధన, రైతాంగ ప్రయోజనాల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జక్కుల రామారావును రాష్ట్ర కౌలు రైతు సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
రామారావు ఎన్నిక పట్ల సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పశ్య పద్మ, సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, యంగల ఆనందరరావు లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జక్కుల రామారావు మాట్లాడుతూ... రాష్ట్రంలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, వారి హక్కుల సాధన కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కౌలు రైతులకు రుణ సౌకర్యం, సాగు భద్రత, పంటలకు గిట్టుబాటు ధర, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా పోరాటాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. కౌలు రైతుల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ వారి ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు.

## తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు కాళోజి నారాయణరావు,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9, 2026:**

తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు కాళోజి నారాయణరావు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు ల తో కలిసి హాజరై కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ





సుపరిచితులని అన్నారు. తెలంగాణ వైతాళికుడిగా జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించాడని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతి రోజున తెలంగాణ భాషా దినోత్సవంగా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థి దశలోనే నిజాంను ఎదిరించి తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని, తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. కాళోజీ నారాయణరావు బహు బాషా కోవిదులు అని, కవిగా, రచయితగా తెలుగుతో పాటు వివిధ భాషలలో హ్యూమన్ రైట్స్, కుల వివక్ష లేని సమాజంపై రచనలు చేశారని తెలిపారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ రావు దేశ్ పాండే, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కరోలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీఐ సమాచార హక్కు ప్రచార్ సమితి ప్రతినిధులు

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

దేవరకొండ: దేవరకొండకు నూతనంగా విచ్చేసిన సబ్ కలెక్టర్ కరోలిన్ ని ఆర్టీఐ ప్రచార్ సమితి ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు
ఈ సందర్భంగా ఆర్టీఐ సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాట్రావత్ రాజు నాయక్ మాట్లాడుతూ, దేవరకొండ ప్రాంతంలో ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను



సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెంపొందించేందుకు సమాచార హక్కు ప్రచార్ సమితి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.
నూతన సబ్ కలెక్టర్ కరోలిన్ ఆధ్వర్యంలో దేవరకొండ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందాలని సమితి నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేష్ నాయక్, సీనియర్ సలహాదారుడు లక్ష్మీనారాయణ, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నారమోని హరీష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగుల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామావత్ రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## బేగంబజార్ సెంట్రల్ జోన్ లో ఎంపీ మల్లు రవి ఫిర్యాదు

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు
తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలపై నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి .బేగం బజార్ సెంట్రల్ జోన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి . ఉద్దేశించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ విమర్శల పరిధిని దాటి వ్యక్తిగతంగా అవమానించేలా ఉన్నాయని ఎంపీ మల్లు రవి. ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి అవమానకర వ్యాఖ్యలు ప్రజా జీవితంలో ఉన్న రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, సంబంధిత వీడియోలు, మీడియా మరియు సోషల్ మీడియా ప్రచారానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ ఆధారాలను భద్రపరచి, విచారణ చేపట్టాలని పోలీసులను కోరారు. బిభారతీయ న్యాయ సంహిత




(దీచీూ), 2023లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, కేటీఆర్‌పై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ మల్లు రవి . పోలీసులను కోరారు. రాజకీయ విమర్శలకు ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ ఉన్నప్పటికీ, వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలకు చట్టపరమైన హద్దులు ఉంటాయని ఎంపీ మల్లు రవి .స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి గుర్రం కేశవులు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీల దిష్టిబొమ్మ దహనం**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆమనగల్లులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి. ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో ఎమ్మెల్సీల దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి. మాట్లాడుతూ.. దళిత వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ పదవికి అవమానకరమన్నారు. స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని సూచించారు. రాజకీయ విభేదాలు ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో విమర్శలు చేయాలే తప్ప వ్యక్తిగతంగా, కులపరంగా అవమానించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్సీలు తమ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, జిల్లా నాయకులు వస్పుల మానయ్య, సీనియర్ నాయకులు దావా ధనుంజయ, కాలే మల్లయ్య, ఖాదర్ ఖాద్రి, శ్రీధర్ రెడ్డి, రాగ్య నాయక్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, గాజుల సురేష్, అబ్దుల్ అలీమ్, వగ్గు మహేష్, కండె సాయి, సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్‌ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, శ్రీను నాయక్, దేవరశెట్టి మహేష్ , నాజర్, కుమార్ గౌడ్, రఫీ, ఫిరోజ్, శివ, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ఎమ్మెల్యే, సీఎం రేవంత్‌రెడ్డిపై కుట్ర ఆరోపణలు.. కేసు నమోదు చేయాలి

**•బీఆర్ఎస్ నేతల డిమాండ్ -- బోనకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు**

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, బుధవారం, సెప్టెంబర్ 10:**

షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో పాటు ఫిర్యాదులో పేర్కొన్న ఇతరులపై బి ఎన్ ఎస్--2023లోని సంబంధిత సెక్షన్లతో పాటు సెక్షన్ 61 కింద కేసు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బోనకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ మండల పార్టీ సీనియర్ నాయకులు పారా ప్రసాద్ ఫిర్యాదును పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడానికి అధికారాన్ని అడ్డుపెట్టుకుని కుట్రలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మండిపడ్డారు. రాజకీయ కక్ష సాధింపులకు పోలీసు వ్యవస్థను వేదికగా మార్చకుండా, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు.




ప్రజాస్వామ్యంలో రాజకీయ భేదాభిప్రాయాలు సహజమేనని, అయితే కుట్రలు, బెదిరింపులు, అక్రమ చర్యలకు పాల్పడితే చట్టం ముందు ఎవరైనా సమానమేనని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలకు సంబంధించి సాక్ష్యాలను పరిశీలించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. "అధికారం శాశ్వతం కాదు.. చట్టం, ప్రజాస్వామ్యం శాశ్వతం. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎవరైనా కుట్రలకు పాల్పడితే ప్రజల ముందు జవాబు చెప్పాల్సిందే" అంటూ బీఆర్ఎస్ నాయకులు ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండ, వేమూరి ప్రసాద్, కాకాని శ్రీనివాస్, కొనకంచి నాగరాజు, కాటేపల్లి రాజశేఖర్, వెంగళ కనకయ్య, గొల్లమందల రాజారావు, తేళ్లూరి రమేష్, గంగుల పుల్లయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్ఞాన భారతం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పురాతన గ్రంథాల గుర్తింపు,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9, 2026:**

జ్ఞాన భారతం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పురాతన గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, అరుదైన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి భద్రపరచే ప్రక్రియపై చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రంథాలయాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు, మఠాలు, పరిశోధనా సంస్థలు, వ్యక్తుల వద్ద అందుబాటులో ఉన్న పురాతన గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, చారిత్రక ప్రాధాన్యత కలిగిన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించేందుకు అన్ని సంబంధిత



శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజల వద్ద ఉన్న అరుదైన గ్రంథాలు, పాత పత్రాలు, తాళపత్ర గ్రంథాల సమాచారాన్ని అధికారులకు అందించేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. గుర్తించిన మాన్యుస్క్రిప్ట్‌లను శాస్త్రీయ పద్ధతులలో డిజిటలైజేషన్ చేసి, వాటి సమాచారాన్ని రక్షించడంతో పాటు, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కేంద్రీకృత ప్రదేశంలో భద్రపరిచి, కేంద్రీకృత డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, సంప్రదాయాలు, స్థానిక వారసత్వానికి సంబంధించిన విలువైన సమాచారాన్ని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచేందుకు జ్ఞాన భారతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి,

**•రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9, 2026:**





ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీన జిల్లాలలో వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీమతి వాణి ప్రసాద్ అన్నారు. బుధవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలలో పర్యాటక రంగ అభివృద్ధికి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించి, వివిధ శాఖల సమన్వయంతో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని ఆకర్షణీయమైన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. యువతలో పర్యాటక రంగంపై ఆసక్తిని పెంపొందించి, జిల్లాలలో పర్యాటక ప్రదేశాల ప్రచారం, అభివృద్ధి కోసం ఆసక్తి కలిగిన యువతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. యువ టూరిజం క్లబ్‌ల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమాలను ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలలో నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 142 పర్యాటక ప్రాంతాలను గుర్తించిన నేపథ్యంలో, ఆయా ప్రాంతాలలో సందర్శకులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రజలలోకి తీసుకు వెళ్లేందుకు వినూత్న ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఫిల్మ్ టూరిజం ద్వారా పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించాలని తెలిపారు. జ్ఞాన భారత్ కార్యక్రమంలో భాగంగా అందుబాటులో ఉన్న పురాతన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని, ఇందు కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, జిల్లాలోని వివిధ ప్రాంతాలు, దేవాలయాలు, మఠాలు, గ్రంథాలయాలు, విద్యాసంస్థలు, ఇతర సంస్థలు, వ్యక్తుల వద్ద అందుబాటులో ఉన్న మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి సమగ్ర జాబితా రూపొందించాలని తెలిపారు. గుర్తించిన మాన్యుస్క్రిప్ట్‌లను డిజిటలైజ్ చేసి, కేంద్రీకృత సేకరణ లోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, సహజ పర్యాటక ప్రదేశాలను సమగ్రంగా అభివృద్ధి చేసి, వాటికి విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా జిల్లాను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, పర్యాటక ప్రాంతాలను ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లికేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్‌కు ఘన స్వాగతంబిజెపి నేతలు.

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 9 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**



భద్రాచలం పర్యటనలో భాగంగా నిన్న రాత్రి లిసారపాకలోని ఐటీసీ అతిథి గృహానికి విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ కు భద్రాచలం భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా స్వాగతించారు.

ఈ సందర్భంగా బీజేపీ భద్రాచలం నియోజకవర్గం తరఫున శ్రీ బండి సంజయ్ కుమార్ గారికి శాలువా కప్పి సత్కరించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానికంగా పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై నాయకులు కేంద్ర మంత్రితో చర్చించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గ భద్రాచలం పర్యటన సందర్భంగా బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, భద్రాచలం ప్రాంత అభివృద్ధి కోసం పార్టీ మరింత చురుకుగా పనిచేస్తుందని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంజా ధర్మా, కుంజా సంతోష్, నిడదవోలు నాగబాబు, ములిశెట్టి రాంమోహన్ రావు, అట్లూరి రఘురామ్, ముత్యాల శ్రీనివాస్, బోడ సత్యనారాయణ, ములిశెట్టి నిఖిల్, అన్నెం సాయి లక్ష్మణ్, మాలోత్ సాయి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్. ఐ. ఆర్, లో ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి,

**•ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు,**

**•ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలలో ఇసుక తరలించాలి,**

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9, 2026:**





ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ – 2026లో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం నర్వ గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో నోటీసుల జారీ, విచారణ ప్రక్రియలను వేగవంతం చేసి నిర్ణీత గడువుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రక్రియ నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ఓటర్లకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని టేకుమట్ల గ్రామంలో తహసిల్దార్ వనజ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపూరావు, లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కుందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహసిల్దార్ తో కలిసి సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. అనంతరం వేలాల గ్రామంలో ఇసుక రీచ్ నుండి ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్. వెబ్ సైట్ ద్వారా చేపడుతున్న ఇసుక సరఫరా ప్రక్రియను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఇసుకను పారదర్శకంగా, అధికారికంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ లో ఇసుక బుక్ చేసుకున్న వినియోగదారులకు బుకింగ్ ప్రకారం నిర్ణీత గడువులోగా సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షించాలని, ఇసుకను అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగను సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలి,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9, 2026:**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలో వేడుకలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, మంచిర్యాల నగరపాలక సంస్థ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, చెన్నూర్, క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ లతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. గణేష్ మండపాల ఏర్పాటు, విద్యుత్, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేసి వినాయక చవితి వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. మంచిర్యాల డి.సి.పి. ఏ. భాస్కర్, మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వేడుకలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి: సి ఐ శ్రీనివాస్

**•ఆర్గనైజింగ్ కమిటీలతో పోలీసుల సమన్వయ సమావేశం**

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 9 (జనసముద్రం)**



ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు గణేష్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సి ఐ శ్రీనివాస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరసింహారావు హాజరై కమిటీ సభ్యులతో ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు భక్తి భావంతో పాటు శాంతియుత వాతావరణంలో జరిగేలా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. విగ్రహాల ప్రతిష్ఠాపన, నిమజ్జనం, ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా మండపాల ఏర్పాటులో తగిన జాగ్రత్తలు పాటించాలని, ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. అదేవిధంగా విద్యుత్ కనెక్షన్లు, మండపాల భద్రత, అగ్ని ప్రమాదాల నివారణ వంటి అంశాలపై నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మైక్‌లు, డీజేలు తదితర శబ్ద పరికరాలను నిబంధనలకు అనుగుణంగా వినియోగించాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించవద్దని ఎస్ఐ తెలిపారు. గణేష్ ఉత్సవాలను సోదరభావంతో నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శంగా నిలవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు స్వయంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ తరఫున అవసరమైన భద్రతా చర్యలు చేపడతామని ఎస్ఐ నరసింహారావు తెలిపారు. సమావేశంలో ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గణేష్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పాల్గొని ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన తమ సూచనలు, సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. పోలీసులు–– ఉత్సవ కమిటీల మధ్య సమన్వయంతో గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని నిర్ణయించారు.

# జగిత్యాల డిపోలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం మరియు ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం






**జన సముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా:**

జగిత్యాల డిపో నందు ఈరోజు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ, ఆర్టీసీ సంస్థపై ప్రయాణికులకు అపారమైన నమ్మకం ఉందని, సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ చిరునామా అని పేర్కొన్నారు. ఆర్టీసీ సిబ్బంది, ముఖ్యంగా డ్రైవర్లు అప్రమత్తతతో విధులు నిర్వహిస్తూ ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బస్సు నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్‌ను వినియోగించకూడదని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రమాద రహితంగా సేవలు అందించిన డ్రైవర్లను ఘనంగా సన్మానించడం జరిగింది.

అదేవిధంగా, ఇటీవల కొండగట్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లు మరింత బాధ్యతాయుతంగా వాహనాలను నడుపుతూ, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల డీఎస్పీ గారు, జగిత్యాల జిల్లా ఋూ గారు, ౦+ూ=ఁజ కరీంనగర్ రీజియన్ రీజినల్ మేనేజర్ శ్రీ బి. రాజు గారు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) శ్రీ ఎస్. భూపతి రెడ్డి గారు, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి డిపో మేనేజర్లు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# ఈ-కె.వై.సి., మొబైల్ నంబర్ సీడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9, 2026:**



ఈ-కె.వై.సి., మొబైల్ నంబర్ సీడింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి జిల్లాలోని ఫెయిర్ ప్రైస్ షాప్ ల మండల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ జిల్లాలోని ఫెయిర్ ప్రైస్ షాపుల పరిధిలో ఈ-కె.వై.సి., మొబైల్ నంబర్ సీడింగ్ ప్రక్రియను చేపట్టి తక్షణమే పూర్తి చేయాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. వేలం ప్రక్రియలో బిడ్డర్‌కు దొడ్డు బియ్యం అప్పగించే సమయంలో ఎటువంటి అవకతవకలు, తేడాలు లేకుండా నిబంధనల ప్రకారం బియ్యాన్ని అప్పగించేందుకు ముందస్తుగా సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, శాఖ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సివిల్ సప్లయ్స్ ఆఫీసర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్ లో కార్తికేయ డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



ఆమనగల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్తికేయ డయాగ్నస్టిక్ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రామ్‌రెడ్డి పాల్గొన్నారు. ఆమనగల్ ప్రజలకు అత్యాధునిక వైద్య పరీక్షలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషదాయకమని, తక్కువ ధరలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో... మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తీదేడు బ్యానర్ వివాదం.. సమగ్ర విచారణకు బీజేపీ డిమాండ్

**చింతపల్లి, సెప్టెంబర్ 9 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**
చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో పండుగ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన బ్యానర్‌ను అనుమతి లేకుండా తొలగించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ కార్యకర్తలు, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ఫొటోలతో ఏర్పాటు చేసిన బ్యానర్‌ను గ్రామ సర్పంచ్ భర్తగా పేర్కొంటున్న వ్యక్తి మరియు అతని అనుచరులు తొలగించినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఘటనపై నిష్పక్షపాత విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. బ్యానర్‌పై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధంగా సంబంధిత అధికారులను ఆశ్రయించాల్సి ఉండగా, స్వయంగా బ్యానర్‌ను తొలగించడం సరైన విధానం కాదన్నారు.





గ్రామంలో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుని శాంతిభద్రతలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఫొటోలు, వీడియోలు, సీసీటీవీ ఫుటేజీ, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా సమగ్ర విచారణ జరిపి, నష్టం కలిగించినట్లు నిర్ధారణ అయితే వర్తించే చట్టాల ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు సముద్రాల నగేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివర్ల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కుక్కడపు రామకృష్ణ, మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేశ్వర్లు, బొడ్డు ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ధరణిపతి రమణారావు, వార్డు సభ్యుడు మర్ల యాదగిరి యాదవ్, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొడ్డటి మధు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలను అరికట్టాలి

- నిత్యావసర వస్తువుల బ్లాక్ మార్కెట్ ని నిర్మూలించాలి
- రైతులకు రుణమాఫీ 5 లక్షలు ప్రకటించాలి
- సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, సెప్టెంబర్ 09;**
సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నర్సరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి రోజూ పెరుగుతున్న అధిక ధరలను అరికట్టాలని, సామాన్య ప్రజలకి ప్రజానీకంపై అధిక భారాలు మోగుతున్నాయని, ప్రజల జీవన ప్రమాణాలు అస్తవ్యవస్థమవుతున్నాయని, తాము అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామని హామీలు ప్రకటించి





కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏరు దాటాక తెప్పతగలేసినట్టు బడా పారిశ్రామిక వేత్తలకు16 లక్షల కోట్ల రూపాయల రాయితీలు రద్దు చేశారని, సామాన్య ప్రజలకి నడ్డి విరిచారని, అధిక ధరలు రోజురోజుకు అధికం కావడంతో వచ్చే సంపాదనకు, పెరుగుతున్న ఖర్చులకు పొంతన లేకుండా పోతుంది. ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. పప్పులు, వంటనూనెలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ధరల దోపిడీ కొనసాగుతుంది. పోషకాహారాలు భోజనంలో రోజు తగ్గిపోతున్నా, బియ్యం కిలో ధర 75 రూపాయలకి ఏక ఎగబాగడంతో సామాన్యడి కుటుంబ బడ్జెట్ భారంగా మారింది. వంట నూనె, పాలు, చక్కెర, ఉప్పు తదితర నిత్యవసరాలు పెరిగి ఆకాశాన్ని అంటుతున్నాయి. వస్తువు ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తూ రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డిఓ కి సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరశీ సత్యనారాయణ రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి రోడ్డ అంజిరెడ్డి, సిపిఐ నాయకులు సిహెచ్ నాగేశ్వరావు, యు.రాజు, అంకమ్మరావు, అబ్రహాం, నాగరాజు, కోటయ్య, గోపి, శ్రీనివాస్ రెడ్డి, అచ్యుత్ రెడ్డి, చంద్రపాల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండల పాఠశాలల్లో డీఈవో ఆకస్మిక తనిఖీ

**చింతపల్లి, సెప్టెంబర్ 9 (జనసముద్రం ప్రతినిధి):**
నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) సుసింధర్ రావు బుధవారం చింతపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ చింతపల్లి, కేజీబీవీ చింతపల్లి, జడ్పీహెచ్ఎస్ కుర్మపల్లి, జడ్పీహెచ్ఎస్ కుర్మేడు, ఎంపీపీఎస్ కుర్మేడు గేట్, ఎంపీపీఎస్ చింతపల్లి పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న రెమెడియల్ తరగతులు, బోధన--అభ్యాస విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయి,





హాజరు, విద్యా కార్యక్రమాల అమలును సమగ్రంగా సమీక్షించారు. డీఈవో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి పాఠ్యాంశాలపై అవగాహనను పరీక్షించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, అభ్యాస సామర్థ్యాలను పెంపొందించేలా రెమెడియల్ తరగతులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈవో) శ్రీ ఎన్. అంజయ్య డీఈవో వెంట పాల్గొన్నారు. పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల విద్యా ప్రగతి, అమలవుతున్న విద్యా కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు ఎంఈవో అంజయ్య తెలిపారు.

# ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్‌తో పాటు అదనపు అధికారాలు తొలగించాలి

**(జన సముద్రం న్యూస్)జగిత్యాల జిల్లా , సెప్టెంబర్ 9:**
గ్రామ పంచాయతీల పరిపాలనలో ఉప సర్పంచ్‌లకు కల్పిస్తున్న చెక్ పవర్ (సంతకం అధికారం)తో పాటు అదనపు పరిపాలనా అధికారాలను తొలగించి, సర్పంచ్‌లకే పూర్తి అధికారాలు కొనసాగించాలని జగిత్యాల జిల్లా సర్పంచ్‌ల ఫోరం డిమాండ్ చేసింది.

ఈ మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు జిల్లా పంచాయతీ అధికారి ద్వారా సర్పంచ్‌ల ఫోరం ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రామ పంచాయతీల పరిపాలనలో ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్‌తో పాటు పలు పరిపాలనా అధికారాలను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీల పరిపాలనకు ఆటంకాలు ఏర్పడే అవకాశం



ఉందన్నారు.

సర్పంచ్ ప్రత్యక్షంగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధి కాగా, ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ద్వారా పరోక్షంగా ఎన్నికవుతారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ అధికారాలను ఉప సర్పంచ్‌కు కూడా పంచడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు.

ఇద్దరికీ చెక్ పవర్ ఉండటం వల్ల పరిపాలనా వ్యవహారాల్లో జాప్యం జరిగే అవకాశం ఉందని, రాజకీయ లేదా వ్యక్తిగత విభేదాల కారణంగా బిల్లులపై సంతకాలు చేయకపోతే అభివృద్ధి పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.

అలాగే సర్పంచ్ పదవికి ఉన్న ప్రధాన అధికారాల్లో చెక్ పవర్ ఒకటని, దానిని కూడా పంచడం వల్ల సర్పంచ్ పదవికి ఉన్న ప్రాధాన్యత తగ్గే అవకాశం ఉందన్నారు. గతంలో ఉమ్మడి చెక్ పవర్ విధానం అమలులో ఉన్న సమయంలో కొన్ని గ్రామాల్లో విభేదాలు తలెత్తి, పంచాయతీ కార్యాలయాలకు తాళాలు వేసిన సందర్భాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు.

కావున ఉప సర్పంచ్‌లకు ప్రస్తుతం కల్పిస్తున్న చెక్ పవర్‌తో పాటు అదనపు అధికార?

## 12న కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ జయప్రదం చేయండి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 9:**
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జాతీయ ప్రధాన కార్యదర్శి గా పనిచేసిన కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ సంస్మరణ సభ ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు కడప యుటిఎఫ్ కార్యాలయంలో జరిగే సభను జయప్రదం చేయాలని



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోనేటి నర్సయ్య తెలిపారు. బుధవారం ఉదయం ఒంటిమిట్ట మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోనేటి నరసయ్య మాట్లాడుతూ సిపిఎం జాతీయ కార్యదర్శిగా సీతారాం ఏచూరి మూడు దఫాలు ఎన్నికయ్యారు. ఉత్తమ పార్లమెంట్ అవార్డు పొందిన వ్యక్తి అదేవిధంగా విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. యూపీఏ వన్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారు. మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, గిరిజన హక్కుల చట్టం, 2013 భూ సేకరణ చట్టం ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ప్రైవేటీకరణ కాకుండా కాపాడారు అన్నారు. హిందుత్వ రాజకీయాలు, మతతత్వం ,లౌకిక వాదం, సామాజిక, ఆర్థిక అసమానతలు వంటి అంశాలపై విస్తృతంగా రచనలు రాశారు అన్నారు. ఏపీ విభజన చట్టంలో కడప స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని బహిరంగ సభకు ఎన్ ఆర్ సి ఉద్యమాలలో పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి సురేష్ బాబు ఐవారయ్య పుల్లయ్య లక్ష్మీ నరసయ్య ప్రభాకర్ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమలలో రేపు సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లాసెప్టెంబర్ 9 ద్వారకాతిరుమల**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వి.త్రినాథరావు తెలిపారు. శ్రావణ మాస వేడుకల్లో భాగంగా ఆలయ తూర్పు వైపున ఉన్న అనివేటి మండపంలో ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు ఈ సామూహిక వ్రతాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జనసముద్రంన్యూస్ రిపోర్టర్ కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన వాణి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 09;**
రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని మాచర్ల నియోజకవర్గం ఇన్చార్జి బాలబోయిన హనుమంతరావు కి అతని చెల్లెలు కర్నూలు జిల్లా నంద్యాల తాలూకా పెసరవాయి గ్రామానికి చెందిన




చౌడంపల్లి శ్రీవాణి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది.

# చంద్రబాబు అరెస్టుకు మూడేళ్లు, కొవ్వొత్తుల నిరసన



**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 09/ జనసముద్రం న్యూస్ :**
నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టు జరిగి నేటికి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా, ఆ చీకటి రోజును నిరసిస్తూ స్థానిక మండలం ఇనుగంటివారిపేటలో తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు బిక్కిన సతీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మూడేళ్ల క్రితం ఇదే రోజున గొడ్డలి పార్టీ పెట్టిన అసత్య కేసులో చంద్రబాబును చట్టవిరుద్ధంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైలులో నిర్బంధించారు. సమయంలో రాష్ట్ర ప్రజలతో పాటు దేశవిదేశాల్లోని తెలుగువారందరూ ఆయనకు అండగా నిలిచారు. చివరికి దేవుని సంకల్పంతో నిజమే గెలిచి, ఆయన నిర్దోషిగా నిరూపించబడ్డారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తమ ఇళ్లు, కార్యాలయాల్లో కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలపాలని పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి ప్రెసిడెంట్ గెడ్డం గంగాధరం పిఎసిఎస్ డైరెక్టర్ ప్రత్తిపాటి కృష్ణారావు, బిక్కిన పార్థు, ఉండవల్లి రామచంద్రం, గెడ్డం గంగాధరం, మద్దిపాటి వెంకటకృష్ణ, బొల్లి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ బోర్డులో ఫోన్ నెంబర్ తప్పులు.. తలకొండపల్లి పీహెచ్‌సీలో గందరగోళం






**తలకొండపల్లి న్యూస్ (సెప్టెంబర్ 9) జనసముద్రం**
ప్రజలకు సమాచార హక్కు చట్టం (ఆర్ టీ ఐ) కింద అధికారులను సంప్రదించేందుకు ఏర్పాటు చేసిన బోర్డులోనే ఫోన్ నంబర్ తప్పుగా ఉండటం కలకలం రేపుతోంది. తలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ≂× బోర్డును ≂× కార్యకర్త శ్రీకాంత్ గుప్తా పరిశీలించగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

బోర్డులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డి ఎమ్ హెచ్ ఓ )గా పేర్కొన్న వివరాల వద్ద ఫోన్ నంబర్ 9849902488గా నమోదై ఉంది. అయితే, సంబంధిత డిఎమ్ఎచ్ఓ అధికారిక నంబర్ చివరి అంకెలు '33' ఉండాల్సి ఉండగా '88'గా మారినట్లు శ్రీకాంత్ గుప్తా తెలిపారు.

ప్రజలు ఆర్టీఐ సమాచారం కోసం అధికారులను సంప్రదించే సమయంలో బోర్డులోని తప్పు నంబర్ల వల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసే ఆర్ టీ ఐ బోర్డులపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి, అధికారుల పేర్లు, హోదాలు, ఫోన్ నంబర్లను సరిచేసి ప్రజలకు సరైన సమాచారం అందుబాటులో ఉంచాలని కోరారు.

ఆర్టీఐ బోర్డులోనే నంబర్లు తప్పుగా ఉంటే.. ప్రజలు సమాచారాన్ని ఎలా పొందాలి? అని శ్రీకాంత్ గుప్తా ప్రశ్నించారు.

## లక్కిరెడ్డిపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 9వ జాతీయ పోషన మాస ఉత్సవ కార్యక్రమం






**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 9**
మన అంగనవాడి మన బాధ్యత జాతీయ పోషణ మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డి పల్లెలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ జహ్రాబి ఆధ్వర్యంలో బుధవారం కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యకర్తలు నిర్వహించాల్సిన కార్యక్రమాలు
1. ఆహారంలో వైవిధ్యత తగినంత పోషణ
2. అంగన్వాడీ కేంద్రంలో తాజా వేడి ఆహారం అందించుట
3. సమాజ భాగస్వామ్యం జవాబు దారి తనం
4. పోషణ బాల్య వికాసానికి ప్రారంభ ప్రేరణ
5. ప్రధానమంత్రి మాతృ వందన యోజన

పై ఐదు కార్యక్రమాలు పైన కార్యకర్తలు అవగాహన కలిగి ఉండాలని అలాగే క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు టి హెచ్ ఆర్ అందించాలని సిడిపిఓ జహ్రా బి సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు



# ‘విశ్వంభర’.. అది నాకొక ఫ్యాన్ గర్ల్ మూమెంట్: ఆషికా రంగనాథ్

టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితమైన కన్నడ భామ ఆషికా రంగనాథ్ ప్రస్తుతం ఆమె మెగాస్టార్ చిరంజీవి సరసన ‘విశ్వంభర’, కార్తికి జోడీగా ‘సర్దార్ 2’ చిత్రాల్లో నటిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ముచ్చటించిన ఆమె.. ఈ కొత్త సినిమాల అనుభవాలతో పాటు పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది.

“ ‘సర్దార్ 2’ నాకు చాలా కొత్త జానర్. మొదటిసారి యాక్షన్ స్పై థ్రిల్లర్‌లో నటిస్తున్నాను. ఇందులో నా పాత్రకు మంచి ప్రాధాన్యం ఉంటుంది. హీరో కార్తి, ఎస్.జె.సూర్యలతో కలిసి నటించాను. మాళవిక మోహనన్, రజిషా విజయన్‌లతో నాకు కాంబినేషన్ సీన్స్ లేవు. కార్తి సినిమా పట్ల ఎంతో ప్యాషన్‌తో ఉంటారు. ప్రతి చిన్న విషయాన్ని పర్ఫెక్ట్‌గా చేయాలనుకుంటారు. అంత పెద్ద స్టార్ అయినా ఎంతో సింపుల్‌గా, అణకువగా ఉండడం నాకు బాగా నచ్చింది”

“చిరంజీవి గారితో స్క్రీన్ షేర్ చేసుకోవడం అద్భుతమైన అనుభూతి. చిన్నప్పటి నుంచి మెగాస్టార్ పాటలు వింటూ, డ్యాన్సులు చూస్తూ పెరిగాను. అలాంటిది ఇప్పుడు ఆయనతో కలిసి నటించడం గర్వంగా ఉంది. సెట్‌లో ఆయన పంచుకునే అనుభవాలు నటులకు ఎంతో స్ఫూర్తినిస్తాయి. ఇదే సెట్‌లో నేను నటి త్రిషను కూడా కలిశా. ఆమె ఎంతో అందంగా ఉన్నారు. నాకది ఒక అద్భుతమైన ఫ్యాన్ గర్ల్ మూమెంట్” అని ఆషికా సంతోషం వ్యక్తం చేశారు.

“నా సినీ ప్రయాణం మొదలైంది కన్నడ ఇండస్ట్రీలోనే. అది నా సొంత ఇల్లు లాంటిది. ఉదయం లేచి ఇంటి భోజనం చేసి షూటింగ్‌కు వెళ్లి రావడం నాకు చాలా ఇష్టం. కెరీర్ మొదట్లో భాష రాకపోవడంతో వేరే ఇండస్ట్రీలోకి వెళ్లడానికి భయపడి ఆ కంఫర్ట్ జోన్‌లోనే ఉండిపోయాను. ఇప్పుడు తెలుగు, తమిళంలో విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ నన్ను నేను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్నా” అని ఆషికా అన్నారు. తాను ప్రస్తుతం తెలుగులో మరో రెండు ప్రాజెక్టులు చేస్తున్నట్లు తెలిపారు. ‘బేబీ’ చిత్ర నిర్మాత ఎస్.కె.ఎన్ నిర్మాణంలో ఓ సినిమా, అలాగే సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న మరో సినిమా చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. తమిళంలోనూ రొటీన్‌కు భిన్నమైన మంచి పాత్రల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

# కౌన్ బనేగా కరోడ్‌పతి’కి అమితాబ్ వీడ్కోలు చెబుతారా!



ఎన్నో ఏళ్లుగా ‘కౌన్ బనేగా కరోడ్‌పతి’కి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న అమితాబ్ ఈ కార్యక్రమానికి వీడ్కోలు పలకనున్నట్లు వార్తలు వస్తున్నాయి. 18వ సీజన్ సందర్భంగా ఆయన ఈ ఆలోచనలో ఉన్నట్లు పరోక్షంగా సంకేతాలిచ్చినట్లు తెలుస్తోంది. షోలో పాల్గొంటున్న పోటీదారుల హృదయవిదారక కథనాలు తనను తీవ్రంగా కలిచివేస్తున్నాయని చెప్పే క్రమంలో ఆయన వ్యాఖ్యాతగా కొనసాగించడం కష్టంగా ఉందని అన్నారు. దీంతో త్వరలోనే దీనికి వీడ్కోలు చెప్పనున్నారని వార్తలు మొదలయ్యాయి. తాజాగా అమితాబ్ ఈ షో గురించి తన బ్లాగ్‌లో ఓ పోస్ట్ పెట్టారు. “కొందరు పోటీదారులు అత్యంత కఠినమైన, బాధాకరమైన వ్యక్తిగత కథలతో వస్తున్నారు. వాళ్లు పడిన బాధలను పంచుకుంటున్నప్పుడు నా భావోద్వేగాలను అదుపు చేసుకోవడం నాకు కష్టంగా ఉంటోంది. ఆ సమయంలో షో నిర్వహణను ముందుకు తీసుకెళ్లడం కూడా కష్టమే. నేను దీని గురించి మరింతగా చెప్పదలుచుకోలేదు. ఎందుకంటే ఇది ఓ పెద్ద షో నిర్వహణలకు సంబంధించిన విషయం. కానీ అది నిజంగా నా హృదయాన్ని తీవ్రంగా కలిచివేసే అనుభవం” అని అన్నారు.

2000వ సంవత్సరంలో ‘కౌన్ బనేగా కరోడ్‌పతి’ ప్రారంభమైనప్పటి నుంచి అమితాబ్ బచ్చన్ దీనికి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఒక్క 3వ సీజన్‌ను మాత్రమే షారుక్ హోస్ట్‌గా చేశారు. 2025లో కూడా అమితాబ్ ఈ షో నుంచి వైదొలగనున్నట్లు వార్తలు వచ్చాయి. అప్పుడు సోనీలివ్ బిగ్‌బీ ప్రోమోతో వాటికి చెక్ పెట్టింది.

## సూర్య కొత్త చిత్రం.. టైటిల్ ఇదే.. రిలీజ్ డేట్ ఫిక్స్



ఇటీవల విడుదలైన ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ విజయంతో జోరుమీదున్నారు సూర్య ఆయన కథానాయకుడిగా జితు మాధవన్ దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. దీనికి ‘సీన్’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. నజ్రియా కథానాయిక. నస్లెన్, ఆనంద్‌రాజ్, లాల్, రాజ్ ప్రియన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ మూవీని దీపావళి కానుకగా నవంబరు 6న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. 2డీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై జ్యోతిక, సూర్య స్వయంగా ఈ సినిమాను నిర్మిస్తుండటం విశేషం. జితు మాధవన్ మలయాళంలో ‘రోమాంచం’, ‘ఆవేశం’ వంటి విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం వహించారు.

## ‘సర్దార్ 2’కు వెళ్తున్నారా..
## ఈ 5 విశేషాలు తెలుసా!





తమిళ నటుడు కార్తిని తెలుగువారికీ అభిమాన కథానాయకుడే. తన సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరించడమే కాదు.. మూవీ ప్రమోషన్స్‌లో అచ్చమైన తెలుగులో మాట్లాడి తన అభిమానాన్ని చాటుకుంటుంటారు. అందుకే కార్తి అంటే తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక అభిమానం. ఆయన నటించిన ‘సర్దార్ 2’ రేపు(గురువారం) విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఆ సినిమా విశేషాలివీ..

నాలుగేళ్ల క్రితం కార్తి ప్రధాన పాత్రలో నటించిన ‘సర్దార్’ తమిళంతో పాటు తెలుగులోనూ విజయవంతమైంది. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా పి.ఎస్.మిత్రన్ ఆ చిత్రాన్ని తెరకెక్కించారు. రా ఏజెంట్ చంద్రబోస్ అలియాస్ సర్దార్‌గా, ఇన్‌స్పెక్టర్ విజయ్ ప్రకాశ్‌గా కార్తి ద్విపాత్రాభినయం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ‘సర్దార్ 2’లోనూ ఆయన మరోసారి ఆ రెండు పాత్రల్లో కనిపించబోతున్నారు. తన పాత్ర సూట్ వేసుకొనే స్టైలిష్ ఏజెంట్‌లా ఉండదని, లుంగీ కట్టిన ఏజెంట్ పాత్ర అని కార్తి చెప్పారు.

పి.ఎస్.మిత్రన్ ఇప్పటివరకూ డైరెక్షన్ చేసిన మూడు సినిమాలూ హిట్టయ్యాయి. ఆయన విశాల్‌తో ‘ఇరుంబు తిరై’ (తెలుగులో అభిమన్యుడు), శివ కార్తికేయన్‌తో ‘హీరో’, కార్తితో ‘సర్దార్’ తెరకెక్కించారు. హ్యాట్రిక్ హిట్లు కొట్టిన డైరెక్టర్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ‘సర్దార్ 2’పై అంచనాలు పెరిగాయి. ప్రతి సినిమాతోనూ సమాజంలో జరిగే నేరాలను కొత్తగా ఆవిష్కరించడం మిత్రన్ శైలి.

ఈ సినిమాలో మరో ప్రధాన ఆకర్షణ ప్రముఖ నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య బ్లాక్ డాగర్ అనే పాత్రలో ఆయన ప్రతినాయకుడిగా కనిపించబోతున్నారు. గతంలో ‘సరిపోదా శనివారం’, ‘స్పైడర్’, ‘మానాడు’ లాంటి చిత్రాల్లో విలన్‌గా ఎస్.జె.సూర్య తన మేనరిజమ్‌తో బలమైన ముద్ర వేశారు. ఇప్పుడు ‘సర్దార్ 2’లోనూ ఆయన పాత్రను ప్రత్యేకంగా తీర్చిదిద్దనట్లు తెలుస్తోంది.

ఈ చిత్రంలో ఆషికా రంగనాథ్, మాళవికా మోహనన్ కథానాయికలుగా నటించారు. అయితే వాళ్లవి పాటలకు, గ్లామర్‌కు పరిమితమయ్యే రొటీన్ పాత్రలు కాదని, వారిపై యాక్షన్ సీన్లు కూడా ఉంటాయని కార్తి చెప్పారు. పోరాట సన్నివేశాల్లో ఇద్దరూ అదరగొట్టారన్నారు. ఇద్దరు హీరోయిన్లు సృష్టించే విధ్వంసం ఎలా ఉంటుందో తెరపై చూడాల్సిందే. మరోవైపు హాస్య నటుడు యోగిబాబు తన కామెడీతో వినోదాన్ని పంచనున్నారు.

‘సర్దార్’లో చూపిన వాటర్ మాఫియా అంశం, దాని వెనకున్న శక్తులపై కార్తి చేసే పోరాటం ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని కలిగించాయి. ఈ నేపథ్యంలో ‘సర్దార్ 2’లో ఏ అంశాన్ని చర్చించారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటివరకూ చిత్రబృందం దాన్ని గోప్యంగా ఉంచింది. తెరపై చూసినప్పుడు ఆడియన్స్ థ్రిల్ అవడం గ్యారంటీ అని చెబుతోంది. మరి అదేంటో తెలుసుకోవాలంటే ‘సర్దార్ 2’ చూడాల్సిందే. మూడు గంటల నిడివితో, భారీ స్థాయిలో రూపొందిన ఈ చిత్రం ‘సర్దార్’ను మించి విజయం సాధిస్తుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ‘సర్దార్ 2’కు వచ్చే ముందు ‘సర్దార్’ చూడాలని కార్తి సూచించారు. ఆ సినిమాను యూట్యూబ్‌లో ఉచితంగా వీక్షించొచ్చు.

# బాక్సాఫీస్ వద్ద ‘టాక్సిక్’ ఫెయిల్..
# యశ్ ఫస్ట్ రియాక్షన్ ఇదే!



యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ ‘టాక్సిక్’. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ వాటిని అందుకోలేకపోయింది. సామాజిక మాధ్యమాల వేదికగానూ విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై పలువురు నటీనటులు యశ్‌కు అండగా నిలబడి తమ అభిప్రాయాన్ని సైతం పంచుకున్నారు. సినిమా విడుదల తర్వాత దానికొచ్చిన స్పందన గురించి కథానాయకుడు యశ్ ఏమన్నారో ఈ మూవీ డబ్బింగ్ సూపర్‌వైజర్‌గా పనిచేసిన జయ్‌దేవ్ మోహన్ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పంచుకున్నారు.

“సినిమా విడుదలైన తర్వాత యశ్‌ను నేను కలవలేదు. కానీ, రెండుసార్లు ఫోన్‌లో మాట్లాడా. ఈ సినిమా వరకూ నాది చాలా చిన్న పాత్ర. కానీ, రివ్యూలు, స్పందనలు చూసిన తర్వాత కాస్త భావోద్వేగానికి లోనయ్యా. ‘మరీ ఎక్కువగా విచారించవద్దు. ప్రేక్షకుల అభిప్రాయానికి వదిలేయండి. దీని తర్వాత పనిచేయాల్సి ఉంది’ అని అన్నారు. కానీ, ఆయన మాటల్లో బాధ నేను అర్థం చేసుకోగలను. అంతేకాదు, సినిమా విడుదలైన దగ్గరి నుంచి దాదాపు మూడు లక్షల పైరసీ లింక్‌లను తొలగించారు”

“నాలుగేళ్ల కిందట ఈ కథ ఫస్ట్ వెర్షన్ నేను విన్నాను. షూటింగ్ పూర్తయ్యే సమయానికి వెర్షన్స్ మారిపోయాయి. కానీ ఏం చేస్తాం. చివరకు ప్రేక్షకులే దేవుళ్లు. వాళ్లు ఇచ్చిందే అంతిమ తీర్పు. వాళ్లకు నచ్చితే బాగా ప్రోత్సహిస్తారు. నచ్చకపోతే అలాగే ఉంటారు. ‘మేము సినిమా బాగా తీశాం. వాళ్లకు అర్థం కాలేదు’ అంటే సరిపోదు” అని జయ్‌దేవ్ చెప్పుకొచ్చారు.

# దీపావళికి మహాశక్తి?

‘టాక్సిక్’, ‘హాయ్’ చిత్రాలతో ఇటీవల థియేటర్లలో ప్రేక్షకుల్ని అలరించారు అగ్ర కథానాయిక నయనతార. ఇప్పుడామె మరో చిత్రంతో సినీ ప్రియుల్ని పలకరించేందుకు సన్నద్ధమవుతున్నారని సమాచారం. నయనతార ప్రధాన పాత్రలో ‘మూకుతి అమ్మన్ 2’ చిత్రం పట్టాలెక్కుతోన్న సంగతి తెలిసిందే. తెలుగులో మహాశక్తి అనే పేరుతో రానుందీ చిత్రం. సుందర్.సి దర్శకత్వంలో రూపొందుతుంది. డా.ఇషారి కె.గణేశ్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాని దీపావళి పండగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోందని తమిళ చిత్రవర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ప్రీ ప్రొడక్షన్ పనులు చేసుకుంటున్న ఈ చిత్రంలో రెజీనా, యోగిబాబు కీలకపాత్రలు పోషిస్తున్నారు.



# పీజీటీ టీచింగ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి..!






**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 09**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నూతనంగా ప్రారంభించిన మహాత్మ జ్యోతిబాపూలే ఏపీ బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పీజీటీ బోధన ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కన్వీనర్ పరమేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీ లోపు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. డెమో క్లాసులు నిర్వహించి, ఇంటర్వ్యూ, సర్టిఫికేట్ వెరిఫికేషన్ ద్వారా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. తెలుగు,హిందీ,ఇంగ్లీష్,మాక్స్, సైన్స్ (ఫిజికల్ & బయాలజీ), సోషల్ వంటి సబ్జెక్ట్స్ బోధనకు అభ్యర్థులు తప్పనిసరిగా బీఈడీ తోపాటు పీజీ పూర్తి చేసి ఉండాలని వెల్లడించారు. బాలికల గురుకుల పాఠశాల కావున మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని చెప్పారు. అభ్యర్థులు తమ అప్లికేషన్లను స్వయంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల కార్యాలయంలో అందజేయవల్సింది కోరారు. మరిన్నీ వివరాలకు సెల్ నెంబర్లు: 91822 05634, 83175 96367 లకు సంప్రదించవల్సిందిగా వెల్లడించారు.

# బియన్నార్ ఫౌండేషన్ అద్వార్యలో స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రం న్యూస్, కంచరపాలెం, విశాఖపట్నం,సెప్టెంబర్10**

తేదీ 8.9.26 న, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ యొక్క ట్యూషన్ సెంటర్ల విద్యార్థులకు, కన్సర్న్ చారిటబుల్ ట్రస్ట్ వారు, స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. కంచరపాలెం ప్రాంతంలో వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడుస్తున్న ట్యూషన్ సెంటర్ల విద్యార్థులు 102 మందికి ఈ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. కన్సర్న్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పికె జోస్ గారి చేతుల మీదుగా, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కన్వీనర్ Dr. కోరెడ్ల రమాప్రభ గారి ఆధ్వర్యంలో,ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో, తల్లిదండ్రులకు సూచనలు చేస్తూ, పిల్లల పెంపకం విషయంలో, నేటి పరిస్థితులలో ఏ



రకమైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు.

ఈ కార్యక్రమం బీయన్నార్ ఫౌండేషన్ లో జరిగింది. ఇందులో వక్తలుగా బుజ్జి గారు, బొట్టా ఈశ్వరమ్మ గారు, కృష్ణారావు మాస్టారు, సతీష్ గారు, కుమారి అలేఖ్య మాట్లాడారు.

# నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని సీపీఐ ఆందోళన



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 9**

అల్లూరి జిల్లా: కొయ్యూరు మండలం రోడ్డు చింతలపూడిలో నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా అధ్యక్షులు పొట్టిక సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ధన్యం,కనకరాజు మహిళలుగ్రామస్తులతోకలిసిఆందోళననిర్వహించారు.

పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం, పప్పులు, వంట నూనె, కూరగాయలు తదితరసరుకులధరలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని, పేద ప్రజలపై ధరల భారాన్ని తగ్గించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ధరలు తగ్గించే వరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# విశాఖపట్నంలో వాయు కాలుష్యాన్ని నివారించండి

**జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం,సెప్టెంబర్10**

వాయు నాణ్యత మెరుగుదలకు సమన్వయ చర్యలు చేపట్టాలి- ఏపీపీసీబీ ఛైర్మన్ డా. పి. కృష్ణయ్య,

స్వచ్ఛ వాయు దివస్ సందర్భంగా విశాఖపట్నం నగరంలో "క్లీన్ ఎయిర్ అండ్ బ్లూ స్కైస్" అంశంపై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ), జీవీఎంసీ సమన్వయంతో సంప్రదింపుల సదస్సు నిర్వహించింది. ఏపీపీసీబీ ఛైర్మన్ డా. పి. కృష్ణయ్య, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ శ్రీ ముత్తంశెట్టి అభిషిక్త్ కిషోర్, ఐఏఎస్, జీవీఎంసీ కమిషనర్ శ్రీ కేతన్ గార్గ్, ఐఏఎస్ పాల్గొన్నారు. ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యావేత్తలు, ప్రజలు తదితర భాగస్వాములు పాల్గొని నగరంలో వాయు కాలుష్యానికి ప్రధాన కారణాలు, నియంత్రణ చర్యలపై చర్చించారు. ూూఇ, సల్ఫర్ డయాక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, పార్టిక్యులేట్ మేటర్ సైజు 2.5 మరియు 10 వంటి కాలుష్య కారకాల ఉద్గారాలను నియంత్రించడంతో పాటు సహజ వనరులు, పచ్చదనాన్ని పరిరక్షించాలని సూచించారు.

పర్యావరణవేత్త, విద్యావేత్త డా. కె. మాణిక్య కుమారి విశాఖ నగరంలోని కొండలు, సహజ వృక్ష సంపదను పరిరక్షించాల్సిన ఆవశ్యకతను వివరించారు. అభివృద్ధి పేరుతో కొండలపై వృక్ష సంపద తొలగిపోతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, తొలగించిన వృక్ష సంపదకు ప్రత్యామ్నాయంగా గ్రీన్ బెల్టులు, గ్రీన్ బఫర్ జోన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అడవులు, పట్టణ పచ్చదనం కార్బన్ డైఆక్సైడ్‌ను గ్రహించే సహజ కార్బన్ సింక్‌లుగా పనిచేస్తాయని ఆమె పేర్కొన్నారు.



కన్వెంట్ జంక్షన్, జ్ఞానాపురం ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్, పోర్టు కార్యకలాపాలు, పారిశ్రామిక కార్యకలాపాల కారణంగా వాయు కాలుష్యం అధికంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో దుమ్ము కాలుష్యాన్ని తగ్గించేందుకు పోర్టులో లోడింగ్, అన్‌లోడింగ్, కన్వేయర్ బెల్ట్ కార్యకలాపాలను క్లోజ్డ్ సిస్టమ్‌లో నిర్వహించాలని సూచించారు.

భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు, డేటా సెంటర్ల వల్ల కలిగే పర్యావరణ ప్రభావాలపై కూడా పలువురు ఆందోళన వ్యక్తం చేసి, సమగ్ర పర్యావరణ అంచనా మరియు కఠినమైన కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. భాగస్వాముల సూచనలను అధికారులు నమోదు చేసుకుని, విశాఖ నగర వాయు నాణ్యత మెరుగుదలకు తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# పాత్రికేయులతో భారత మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖాముఖి

## స్వర్ణభారత్ ట్రస్ట్ సేవలు నా జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చాయి వెంకయ్య నాయుడు



**నెల్లూరు, సెప్టెంబర్ 9, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

2047 నాటికి వికసిత భారతం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములుకావాలిదేశాన్నివిమర్శించవద్దు..విధానాలను విమర్శించండిగ్రామీణ సాధికారతతోనే దేశ సమగ్ర అభివృద్ధిపల్లెపల్లెకు పక్కా రోడ్ల కోసం వాజ్‌పేయితో పట్టుబట్టావిద్యార్థుల్లోనైతిక విలువలు పెంపొందించేందుకు పాఠశాలల్లో మోరల్ సైన్స్ తప్పనిసరి చేయాలి16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాపై ఆంక్షలు అవసరం సోషల్ మీడియాలో ద్వేషం, దూషణ, హింసను ప్రోత్సహించే కంటెంట్‌ను అరికట్టాలి

కుటుంబ వ్యవస్థ, భారతీయ సంస్కృతి, నైతిక విలువలను కాపాడుకోవాలిపదవీ విరమణ చేశాను పెదవి విరమణ చేయలేదు వెంకయ్య నాయుడుస్వర్ణభారత్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు మీడియా సహకారం అందించాలి

గ్రామీణ యువతకు విద్య, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

# సూరారం కనకలక్ష్మీ కుటుంబానికి మిత్రుల ఆర్థిక చేయూత

## రూ.14,500 ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి ధైర్యం చెప్పిన మిత్రులు

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 9 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన మిత్రుడు శనిగరపు సత్యనారాయణ తల్లి శనిగరపు కనకలక్ష్మి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మిత్రులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కనకలక్ష్మి మృతితో విషాదంలో ఉన్న శనిగరపు సత్యనారాయణ కుటుంబ సభ్యులను మిత్రులు కలిసి పరామర్శించారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, కష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.అనంతరం తమ మిత్రత్వానికి,



మానవతా దృక్పథానికి నిదర్శనంగా మిత్రులందరూ తమ వంతు సహాయంగా రూ.14,500 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఆపద సమయంలో ఒకరికొకరు అండగా నిలవడం, బాధిత కుటుంబానికి భరోసా కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వారు పేర్కొన్నారు.

కనకలక్ష్మి కుటుంబం దుఃఖంలో ఉన్న సమయంలో



మిత్రులు చూపిన ఆప్యాయత, ఆర్థిక సహాయం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కష్టసమయంలో తమకు అండగా నిలిచి, ధైర్యం చెప్పిన మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శనిగరపు సత్యనారాయణ మిత్రులు, సన్నిహితులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.


# స్పీకర్‌ను కులం పేరుతో దూషించిన ఎమ్మెల్సీ తాత మధును వెంటనే అరెస్ట్ చేయాలి

## అరెస్ట్ పేరుతో డ్రామా చేయడం సరికాదు:నిమ్మల మనోహర్

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 8 (జనసముద్రం)**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసినట్లు ఆరోపణలు వస్తున్న అనుచిత వ్యాఖ్యలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీహెచ్‌పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్ డిమాండ్ చేశారు.ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కొన్ని దళిత సంఘాలు ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడికి పిలుపునివ్వగా, ముందస్తుగా దళితులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని అన్నారు.

అసలు వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోకుండా నిరసనకారులను అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు.మాల, మాదిగలతో పాటు ఎస్సీ ఉపకులాల సంఘాలు, నాయకులు దళితులపై జరుగుతున్న అవమానాలు, దాడులను ఐక్యంగా



ఖండించాలని కోరారు. దళితుల సమస్యలపై సంఘాలు, నాయకులు స్పందించకపోవడం వల్ల ప్రజల్లో ఆయా సంఘాలపై నమ్మకం తగ్గే ప్రమాదం ఉందని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో అంబేద్కర్ ఆలోచనా విధానంతో పాటు అనేక మంది కవులు, కళాకారులు, ఉద్యమకారులు తమ రచనలు, ప్రజా గీతాల ద్వారా సామాజిక చైతన్యాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. దళితుల సామాజిక వివక్ష, అవమానాలు నేటికీ కొనసాగుతున్నాయని, అంబేద్కర్ పేరును ఉపయోగించుకోవడం మాత్రమే కాకుండా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయ పార్టీల జెండాల కింద దళిత సంఘాల నాయకులు పనిచేయడం వల్ల దళితుల సమస్యలు పక్కకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతోందని విమర్శించారు. దళితులపై ఎక్కడ దాడులు జరిగినా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సంఘాలు తక్షణమే స్పందించాలని కోరారు.దళితులపై జరిగే దాడుల కేసుల్లో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా, 24 గంటల్లో కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిమ్మల మనోహర్ డిమాండ్ చేశారు.స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధును వెంటనే అరెస్ట్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి శనిగరపు రాజకుమార్, ఆరెపల్లి చంద్రమౌళి, ఎర్ర సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకాభివృద్ధికి పటిష్టమైన అడుగులు..!



-ఎత్తిపోతల జలపాతానికి ప్రత్యేక ఆకర్షణగా జిప్ రైడ్..!

-ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జూలకంటి



చారిత్రాత్మక వారసత్వ సంపద అభివృద్ధే ధ్యేయం ఎమ్మెల్యే జూలకంటి




**జన సముద్రం న్యూస్ ,,సెప్టెంబర్ 09**
**పల్నాడు జిల్లా ప్రతినిధి**

కూటమి ప్రభుత్వ హయంలో పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గ పరిధిలో పర్యాటకాభివృద్ధికి పటిష్టమైన అడుగులు పడుతున్నాయని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. బుధవారం మండల పరిధిలోని ప్రముఖ పర్యటక కేంద్రమైన ఎత్తిపోతల జలపాతం వద్ద ఏపీ టూరిజం, రెయిన్ బో ఎంటర్టైన్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిప్ రైడ్, జిప్ సైక్లింగ్ కార్యకలపాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. సాహసవంతమైన రైడ్ ను పచ్చజెండా ఊపి, పర్యటకులను ప్రోత్సహించారు. అనంతరం గ్రామీణ బ్యాంకు వారి సౌజన్యంతో నాగార్జునకొండ మ్యూజియానికి సుమారు రూ.16 లక్షల విలువైన రెండు బ్యాటరీ వాహనాలను అందజేయగా.. వాహనాలను ప్రారంభించారు. చారిత్రాత్మక పల్నాడు ప్రాతంలో వారసత్వ సంపదను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సారథ్యంలో పర్యాటకాభివృద్ధి పరుగులు పెడుతోందని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో విజపురిసౌత్ ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర.., ప్రభుత్వాలు భారీగా నిధులు మంజూరు చేస్తున్నాయని వెల్లడించారు. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద విజయపురిసౌత్ వద్ద రూ. 25 కోట్లతో బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక అనుభవాన్ని పెంపొందించడానికి బెస్ట్ డిస్టినేషన్ డెవలప్మెంట్ గా ఈ ప్రాంతాన్ని పర్యటకంగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. సాగర్ వద్ద బౌద్ధ వారసత్వ కట్టడాలు, ఉద్యానవనాలు, చారిత్రాత్మక చిహ్నాల నిర్మాణం, అనుపు వద్ద పర్యాటక సదుపాయాల మెరుగుదల, 3డి హోలోగ్రామ్ సిస్టమ్, లైవ్ఇంటరాక్టివ్ టచ్ స్క్రీన్ వంటి సదుపాయాలనుఅందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. చంద్రబాబు తీసుకొచ్చిన పబ్లిక్.., ప్రైవేటు పార్టనర్ షిప్ విధానంలో అన్నీ రంగాలు అభివృద్ధిని సాధిస్తున్నాయని,ఏపీ పర్యటకాభివృద్ధి శాఖ ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడం శుభపరిణామని అన్నారు. రెయిన్ బో ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ ఎత్తపోతలలో రూ. 1 కోటి 71 లక్షలతో నిర్మించిన జిప్ రైడ్, జిప్ సైక్లింగ్ కార్యకలపాలనుపర్యటకులుసద్వినియోగపర్చుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీ, తహశీల్దార్ కిరణ్ కుమార్, టూరిజం డీఎం కృష్ణచైతన్య, డీటీవో నాయుడమ్మ, యూనిట్ మేనేజర్ బ్రహ్మయ్య, రెయిన్ బో ఎంటర్టైన్మెంట్ ప్రతినిధులు ఖాజా మొయిద్దీన్, జెస్టిన్ జోసఫ్ , కూటమి పార్టీల నాయకులు గుండాల శ్రీను, రాజబోయిన మధు, వీరాస్వామి, సుధాకర్ రెడ్డి, సైదారావు,గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మీద పడిన ఇనుప ఖనిజం ధూళితో ఇబ్బంది పడుతున్న ప్రజలు

## పట్టించుకోని పోర్ట్ అధికారులు కార్గో కంపెనీలు



**జనసముద్రం న్యూస్,పోర్ట్ ఏరియా,**
**విశాఖపట్నం,సెప్టెంబర్10,**

ఇనుప ఖనిజం ధూళి తో తామంతా ఇబ్బందులు పడుతున్నామని పోర్ట్ కే కొలని నుంచి దెయ్యాల గేటు(సి డబ్లుయు సి)గోడౌన్ గేటు వైపుగా బిపిసియల్ పెట్రోల్ బంక్ వై జంక్షన్ వరకు మెయిన్ రోడ్డు పై నిత్యం ప్రయాణించే ద్విచక్ర వహనదారులు పాదచారులు మహిళ కార్మికులు రోడ్డు పై పడిన ఇనుప ఖనిజం ధూళితో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు,, వోహెచ్సి ఎస్సార్ యార్డ్ కి ఇనుపఖనిజం రవాణా చేసే వాహనాల నుంచి రోడ్డు పై పడే ఇనుపఖనిజం భారీ వాహనాల రాకపోకలు కారణంగా ధూళి రూపంలో ఎగురుతుంది అని చెబుతున్నారు,, ఇనుప ఖనిజం వాహనాల టైర్లకు అంటుకొని ఒక వైపు అశోక పార్క్(డిఫెన్స్ కోలని), డాక్ యార్డ్ రోడ్డు,ఎస్సార్ రొడ్డునుంచి కాన్వెంట్ జంక్షన్ వరకు మరియు కంచర పాలెం రోడ్డు వరకు ఇనుపఖనిజం(ఐరన్ వోరు)ధూళి విస్తరిస్తుంది అని ఇటువైపుగ ప్రయాణించే వాహన దారులు పాదచారులు మహిళ కార్మికులు చెబుతున్నారు, గాలిలో ఎగురుతున్న ఇనుపఖనిజం ధూళి వలన తమకు ఊపిరి తీసుకోవడం కష్టం గ వుందని ఎదురుగా వొచ్చే వాహనాలు సరిగ్గా కనపడ్డం లేదని దీని ఫలితంగా ప్రమాదాలు జరిగే అవకాశం వుందని చెబుతున్నారు,,రోడ్డు పై పడిన ఇనుపఖనిజన్ని శుభ్రపరచకుండ దాని పై వాటర్ ట్యాంకుల తో రోడ్లను తడుపుతున్నరని దీని వలన రోడ్ల పై పడిన ఇనుప ఖనిజం బంక లాగా తయారయ్యి తమ యొక్క వాహనాలు స్కిడ్ అవుతున్నాయి అని దానివలన ప్రమాదాలు బారిన పడుతున్నిమని చెబుతున్నారు,,పోర్ట్ అధికారులు గానీ కార్గో రవాణా కంపెనీ లు గానీ స్పందించడం లేదని చెబుతున్నారు,,ఇప్పటికైనా సంబంధిత పోర్ట్ అధికారులు ఇనుప ఖనిజం కార్గో రవాణా కంపెనీలు ఈ ప్రాంతంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు,,

# కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలి

## మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



నెల్లూరు, సెప్టెంబర్ 9, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సూళ్లూరుపేట నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో జరిగిన ప్రజాధనం దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరపాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య డిమాండ్ చేశారు. మాటలకే పరిమితమై అభివృద్ధి పనుల పేరుతో నియోజకవర్గంలో జరిగిన ఎఫ్ డి ఆర్, ఆర్ ఆర్ ఆర్ పనుల పేరుతో కోట్ల రూపాయల నిధులు జరిగిన అవినీతిపై నాయుడుపేట ఆర్ అండ్ బి అతిథి గృహం బుధవారం జరిగిన పత్రికా సమావేశంలో తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రధానంగా సూళ్లూరుపేట, ఓజిలి మండలాల్లో చేపడుతున్న ఎఫ్ డి ఆర్ పనులు సుమారు 20 కోట్ల మేర అవకతవకలు జరిగాయని, ఆర్ ఆర్ ఆర్ పనుల విషయం పరిశీలిస్తే 10 కోట్ల రూపాయల్లో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్యే అనుచరులకే బినామీ పేర్లతో స్థలాలు కేటాయించిప్రజలఆస్తులను ఆక్రమించుకున్నట్లు తారాస్థాయిలో విమర్శించారు. ఓ చెలి మండలంలోని కుందాం, మాచవరం సెజ్ భూముల అధికారులను పంపిన మీలతో పేర్లు మార్చి అన్యాక్రాంతం చేయడమే కాకుండా, రేషన్ బియ్యం మాఫియాలో మీ హస్తం లేదా అని ప్రశ్నించారు. సగుటూరు చెరువు కట్టపై ఉండాలి లక్షల రూపాయల విలువైన కర్ర తుమ్మ కట్టి అక్రమ అమ్మకంలో50 లక్షల రూపాయలు మీరు వాటా తీసుకున్నది నిజం కాదా అంటూ విమర్శించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న అవినీతిని మీడియా ద్వారా అక్రమాలు వెలుగు చూస్తున్నప్పటికీ విచారణ చేపట్టాక అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఎటు చూసినా మట్టి, గ్రావెల్, ఇసుక, అక్రమ రవాణా అరికట్టాలని, ప్రతి పనిలో జరిగిన అవినీతిపై స్థానిక ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ విచారణ జరిపి అవినీతిని బట్టబయలు చేసి, ప్రజాధనం దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కలికి. మాధవరెడ్డి, రాజారెడ్డి, కిషోర్ యాదవ్,

దొరవారి సత్రం పార్టీ అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధనలక్ష్మి, గడ్డం అరుణ రెడ్డి, చదలవాడ కుమార్, రత్నశ్రీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నాలుగు కోట్లతో కళ్యాణ మండపం ప్రారంభం,

## మంత్రి రామనారాయణరెడ్డి తో గడ్డమణుగు, రవికుమార్





జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి జీలుగుమిల్లి, సెప్టెంబర్-09,

శ్రీ ద్వారక తిరుమల చిన్న వెంకన్నను సామాన్య భక్తులకు సైతం మరింత దగ్గర చేసేందుకు స్వామివారి ఉపాలయమైన ఎన్టీఆర్ జిల్లా మైలవరం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో రూ.4.00 కోట్ల వ్యయంతో శ్రీ లక్ష్మీనరసింహ నూతన కళ్యాణ మండపాన్ని ఆలయ చైర్మన్ రాజా సూరనేని వెంకట సుధాకర రావు ఆధ్వర్యంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తో కలిసి బుధవారం ఘనంగా ప్రారంభించినట్లు, మాజీ జెడ్పిటిసి, జనసేన జిల్లా సీనియర్ నాయకులు, ద్వారకాతిరుమల శ్రీ చిన్న వెంకన్న దేవస్థానం స్టేట్ ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు గడ్డమణుగు రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కళ్యాణ మండపానికి శ్రీశ్రీశ్రీ కొచ్చర్లపాటి నరసింహం గురువుగారి సూచన మేరకు శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణ మండపంగా పేరు పెట్టడం జరిగిందన్నారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఏర్పడక ద్వారకాతిరుమలలో భక్తుల సౌకర్యార్థం రూ.50.00 కోట్లుతో క్యూ- కాంప్లెక్స్, తూర్పు గోపురం, అనివెట్టి మండపం (వివాహాలు, అన్నప్రాసనలకు) తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మరో దత్తత ఆలయమైన ఐఏఎస్ జగన్నా

# ఏలూరు జిల్లాలో శాశ్వత ఎన్‌డీపీఎస్

## కాంట్రాబాండ్ స్టోరేజ్ రూమ్ ప్రారంభం.





జనసముద్రం న్యూస్,ఏలూరు సిటీ,సెప్టెంబర్ 9

గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా పరిధిలో ఎన్‌డీపీఎస్ కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలు, గంజాయి మరియు ఇతర నిషేధిత పదార్థాలను భద్రపరిచేందుకు నూతనంగా నిర్మించిన శాశ్వత ఎన్‌డీపీఎస్ కాంట్రాబాండ్ స్టోరేజ్ రూమ్‌ను ఈ రోజు జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. వెట్రిసెల్వి, ఐఏఎస్ , మరియు జిల్లా ఎస్పీ శ్రీ ప్రతాప్ శివ కిశోర్, ఐపీఎస్ చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ శాశ్వత కాంట్రాబాండ్ స్టోరేజ్ రూమ్‌ను జిల్లా పోలీసు కార్యాలయం ఏలూరు సమీపంలోని ఏఆర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఏలూరు జిల్లా పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్లలో నమోదయ్యే ఎన్‌డీపీఎస్ కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకున్న గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలు మరియు ఇతర కాంట్రాబాండ్‌ను పోలీసు స్టేషన్ వారీగా క్రమబద్ధంగా భద్రపరచడం జరుగుతుంది.ఇప్పటివరకు ఏలూరు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో, దివ్యాంగుల సంక్షేమ కార్యాలయానికి ఎదురుగా ఉన్న తాత్కాలిక కాంట్రాబాండ్ స్టోరేజ్ రూమ్‌లో భద్రపరిచిన గంజాయి మరియు ఇతర నిషేధిత పదార్థాలను, నూతన శాశ్వత స్టోరేజ్ రూమ్ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో, నిర్ణీత విధి విధానాలను అనుసరించి సురక్షితంగా నూతనభద్రపరిచేగదికితరలించడంజరుగుతుంది.నూతనంగా ఏర్పాటు చేసిన శాశ్వత కాంట్రాబాండ్ స్టోరేజ్ రూమ్‌లో స్వాధీనం చేసిన పదార్థాల భద్రతకు అవసరమైన ప్రవేశ నియంత్రణ, పర్యవేక్షణ, భద్రతా ఏర్పాట్లు మరియు క్రమబద్ధమైన భద్రపరిచే విధానాలను ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఎన్‌డీపీఎస్ కేసుల్లో స్వాధీనం చేసిన మాదకద్రవ్యాలు మరియు ఇతర నిషేధిత పదార్థాల భద్రత, పర్యవేక్షణ, నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు వీలు కలుగుతుంది అని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. వెట్రిసెల్వి, ఐఏఎస్ మరియు జిల్లా ఎస్పీ శ్రీ ప్రతాప్ శివ కిశోర్, ఐపీఎస్ మాట్లాడుతూ, శాశ్వత ఎన్‌డీపీఎస్ కాంట్రాబాండ్ స్టోరేజ్ రూమ్ ఏర్పాటు ద్వారా జిల్లాలోని ఎన్‌డీపీఎస్ కేసులకు సంబంధించిన స్వాధీనం చేసిన పదార్థాల భద్రత, పర్యవేక్షణ మరియు నిర్వహణ మరింత క్రమబద్ధంగా, పారదర్శకంగానిర్వహించేందుకుఅవకాశంఏర్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ వై ప్రసాద్ రావు , ఏలూరు డీఎస్పీ శ్రీ డి శ్రావణ్ కుమార్ , ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు , ఆర్ ఐ పవన్ కుమార్ , రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ,ఈగల్ విభాగం, నషా ముక్త్ భారత్ అభియాన్ బృందం, రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్&బి), అలాగే ఇతర సంబంధిత జిల్లా స్థాయి శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశానికి శాఖలు వారీగా అభివృద్ధి, సంక్షేమం, ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలు పురోగతిపై చక్కని ప్రజెంటేషన్ రూపొందించాలి.

## వివిధ శాఖలు అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్ష సమావేశం







జనసముద్రం న్యూస్‌ఏలూరు, సెప్టెంబరు 09

జిల్లా కలెక్టరేట్ లోని గౌతమీసమావేశం మందిరంలో బుధవారం ముఖ్యమంత్రి అధ్యక్షతన జరగనున్న 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు ఈ నెల ( రేపటి నుండి) 10,11 తేదీలు జరిగే సమావేశానికి శాఖలు వారీగా పూర్తిస్థాయి నివేదికలు సాయంత్రానికి అందించాలని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ పాల్గొన్నారు. వివిధ శాఖలు పరిధిలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలు, పురోగతిలో ఉన్న పనులు తదితర అంశాలుపై శాఖల వారీగా జిల్లా కలెక్టరు సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన జరగనున్న 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు ఈ నెల 10,11 తేదీల్లో అమరావతి వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో జరగనున్నదని అన్నారు. ఇప్పటివరకు సాధించిన ప్రగతి, రానున్న రోజుల్లో చేపట్టబోయే లక్ష్యాలు, మనకు కావసిన నిధులు శాఖలు వారీగా చక్కని ప్రజెంటేషన్, ఈ రోజు సాయంత్రానికి అందించాలని ఆదేశించామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు రోజులు సమావేశానికి ఏలూరు జిల్లా తరపున చక్కని ప్రజెంటేషన్ ఇవ్వడానికి దోహదపడుతుందని అన్నారు. ప్రతి శాఖకు సంబంధించిన తాజా వివరాలు, పురోగతి నివేదికలు, సాధించిన లక్ష్యాలు, పెండింగు అంశాలు తదితర సమాచారాన్ని ఒకటికి రెండు సార్లు వెరిఫై చేసుకుని అందించాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు అమలులో ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే వాటిని గుర్తించి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అధికారులు తమ శాఖలకు సంబంధించిన అంశాలుపై పూర్తి అవగాహనతో, వాస్తవ గణాంకాలతో నివేదికలు సిద్ధం చెయ్యాలి అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాకు సంబంధించిన అంశాలను సమర్థవంతంగావివరించేలా అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసి, మంచి ప్రజెంటేషన్ అందించాలని అన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు అమలు తీరుపై ఖచ్చితమైన గణాంకాలతో కూడిన నివేదికలను పవర్ పాయింటు ప్రజెంటేషన్ (ప్రూ) రూపంలో సిద్ధం చెయ్యాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలు పేదలు సంక్షేమం, విద్య, వైద్యం, వ్యవసాయం, మౌళిక వసతులు కల్పన వంటి రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు క్షేత్రస్థాయి పురోగతిని విజయగాథగా పొందుపరచాలని అన్నారు. లక్ష్యాలు సాధనలో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, నిధులు వినియోగం, లబ్ధిదారులకు అందిన ప్రయోజనాకు వివరాలను పక్కాగా పొందుపరచాలని అన్నారు. శాఖలు మధ్య సమన్వయ లోపం లేకుండా, ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా పూర్తిసమాచారాన్ని మరోక్క సారి సరిచూసుకుని ప్రజెంటేషన్ అందించాలని అన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జి డిఆర్వో, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీదేవి, వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంక్ విధుల్లో నిర్లక్ష్యం చేసి మోసానికి పాల్పడిన పలువురు అరెస్ట్

జనసముద్రం న్యూస్,
ఏలూరు జిల్లా,ఏలూరుసిటీ సెప్టెంబర్9,

జంగారెడ్డిగూడెం పట్టణం బ్యాంక్ ఆఫ్ బరోడా గోల్డ్ లోన్ మోసం కేసులో విధులు దుర్వినియోగం మరియు నిర్లక్ష్యం వహించిన బ్యాంకు అధికారుల అరెస్ట్ ది. 16.06.2026న జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్198/2026 యూ/ఎస్ 318(4), 316(5), 336(3), 305(ఏ) & 61(2) బి.ఎన్.ఎస్ కేసు నమోదు చేయటం జరుగుతుంది.ఏలూరు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐ. పి.ఎస్ వారి పర్యవేక్షణలో, జంగారెడ్డిగూడెం ఎస్.డి.పి.ఓ బి.హెచ్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తులో జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.వి.సుభాష్, ఎస్.ఐ ఎన్.వీర ప్రసాద్,

ఎస్.ఐ ఎం.కుటుంబరావు కలిసి శాస్త్రీయ ఆధారాలు, బ్యాంకు రికార్డులు, గోల్డ్ లోన్ ఖాతాల వివరాలు, సంబంధిత సిబ్బంది వాంగ్మూలాలు మరియు ఇతర ఆధారాలను సమగ్రంగా పరిశీలించి బ్యాంక్ అదికారుల నిర్లక్ష్యం మరియు వారి పాత్ర గుర్తించటం జరిగింది.ఈ కేసులో ది. 10.07.2026 న మొదటగా బ్యాంక్ ఆఫ్ బరోడా, జంగారెడ్డిగూడెం శాఖలో గోల్డ్ అప్రైజర్‌గా పనిచేసిన ఏ-1 చలపాక రాజు, 5ా/శీ భాస్కరరావు, వయస్సు 40 సంవత్సరాలు, వెలమపేట, జంగారెడ్డిగూడెంను అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి మరియు అతను బంగారాన్ని విక్రయించిన/తాకట్టు పెట్టిన ప్రదేశాల నుండి 4.120 కిలోల బంగారు ఆభరణాలు మరియు రూ.10,00,000/- నగదు, మొత్తం సుమారు రూ.5,81,65,000/- విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకుని, నిందితుడు ఏ-1 చలపాక రాజు ను రిమాండ్ కు పంపటం జరిగింది.దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన కీలక అంశాలు దర్యాప్తులో 176 గోల్డ్ లోన్ ఖాతాల్లో భారీ అవకతవకలు జరిగినట్లు గుర్తించబడింది. సదరు బ్యాంకులో గోల్డ్ అప్రైజర్ గా పనిచేస్తున్న చలపాక రాజు గోల్డ్ లోన్ కోసం ఖాతాదారులు తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలనుఅక్రమంగా అపహరించి, వాటి స్థానంలో నకిలీ ఆభరణాలు, ఇతర వస్తువులు ఉంచినట్లు విచారణలో వెల్లడైంది. ఈ ఘటనలో సుమారు 6 కిలోల 449.50 గ్రాముల బంగారం మాయం అయినట్లు నిర్ధారణ కాగా, దాని విలువ సుమారు రూ.10 కోట్లుగా అంచనా వేయబడింది. నిందితుడు ఏ-1 చలపాక రాజు 2016 నుండి బ్యాంక్ లో పని చేస్తున్నట్లు, మే 2025 నుండి నిందితుడు ఏ-2 కుమారపు భాస్కరరావు బ్రాంచ్ మేనేజర్ గా, నిందితుడు ఏ-3 జాయింట్ మేనేజర్ గా, అక్టోబర్-2025 నిందితుడు ఏ-4 జంగల సాయిరాజ్, బ్యాంక్ క్రెడిట్ ఆఫీసర్ గా పని చేస్తున్నట్లు, నిందితుడు ఏ-1 చలపాక రాజు అంతక ముందు బ్యాంక్ లో ఎటువంటి మోసం చెయ్యనట్లు, బ్యాంక్ అధికారులుగా నిందితులు ఏ2,ఏ3,ఏ4 వచ్చిన తరువాతే అందరూ కుమ్మకై బ్యాంక్ ను, ఖాతాదారులను మోసం చేసినట్టు విచారణలో వెల్లడైంది.దర్యాప్తులో ఇప్పటివరకు సేకరించిన బ్యాంకు రికార్డులు, గోల్డ్ లోన్ ఖాతాల వివరాలు, లాకర్ నిర్వహణకు సంబంధించిన సమాచారం, సంబంధిత సిబ్బంది వాంగ్మూలాలు మరియు ఇతర సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం, నేరానికి సంబంధించి వారి పాత్రపై ఆధారాలు లభించడంతో క్రింది బ్యాంకు అధికారులను ది.09-09-2026 న అరెస్టు చేయడం జరిగింది:

ఏ-2 కుమారపు భాస్కరరావు,తండ్రి/ రామమూర్తి నాయుడు, వయస్సు 35 సంవత్సరాలు, మాజీ బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, జంగారెడ్డిగూడెం శాఖ.ఏ-3 తన్నేరు అజయ్‌బాబు,

తండ్రి/ వెంకటేశ్వర్లు, వయస్సు 40 సంవత్సరాలు, జాయింట్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, జంగారెడ్డిగూడెం శాఖ.

ఏ-4 జంగల సాయిరాజ్,తండ్రి/ రాజు, వయస్సు 33 సంవత్సరాలు, క్రెడిట్ ఆఫీసర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, జంగారెడ్డిగూడెం శాఖ.

వాస్తవానికి బ్యాంక్ మేనేజర్ భాస్కరరావు బ్యాంక్ లో, గోల్డ్ లోన్స్, లోన్ శాంక్షన్, బ్రాంచ్ ఆపరేషన్స్ మరియు గోల్డ్ సేఫ్ నిర్వహణకు సంబంధించిన వారి పరిధిలో ఉంటాయి.. జాయింట్ మేనేజర్ అజయ్‌బాబు, గోల్డ్ లోన్స్ మరియు గోల్డ్ ప్యాకెట్లను అప్రైజర్ నుండి స్వీకరించి వెరిఫై చేయడం, అనంతరం క్రెడిట్ ఆఫీసర్‌తో కలిసి సేఫ్ లాకర్‌లో భద్రపరచడం అతని వీధి. క్రెడిట్ ఆఫీసర్ సాయిరాజ్ కూడా గోల్డ్ లోన్ ప్రక్రియలో జాయింట్ మేనేజర్‌తో కలిసి గోల్డ్ ప్యాకెట్లను వెరిఫై చేసి సేఫ్ లాకర్‌లో ఉంచే ప్రక్రియలో పాల్గొన్నారు. పై నిందితులను కోర్ట్ లో హాజరుపరచి తదుపరి దర్యాప్తును కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కేసులో మిగిలిన బంగారు ఆభరణాల రికవరీ, అరెస్టయిన నిందితుల పాత్ర, పరస్పర సంబంధాలు, గోల్డ్ లోన్ ఖాతాల నిర్వహణ, బ్యాంకు రికార్డులు, ఆర్థిక లావాదేవీలు మరియు నేరంలో మరెవరైనా వ్యక్తుల ప్రమేయం ఉందా అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

ప్రజల నమ్మకాన్ని దుర్వినియోగం చేసే బ్యాంకింగ్ మోసాలు, ఆర్థిక నేరాలు మరియు ప్రజల ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకునే వారిపై ఏలూరు జిల్లా పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటారని జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, స్పష్టం చేశారు.పై కేసులో దర్యాప్తు చేసిన మరియు దర్యాప్తుకు సహకరించినవారు:

బి.హెచ్.వెంకటేశ్వర్లు,ఎస్.డి.పి.ఓ,జంగారెడ్డిగూడెం.

ఎం.వి, సుభాష్, సర్కిల్ ఇన్సపెక్టర్ ఆఫ్ పోలీస్, జంగారెడ్డిగూడెం.

ఎన్. వీర ప్రసాద్, సబ్ ఇన్సపెక్టర్ ఆఫ్ పోలీస్, జంగారెడ్డిగూడెం PS.

ఎం. కుటుంబరావు, సబ్ ఇన్సపెక్టర్ ఆఫ్ పోలీస్, జంగారెడ్డిగూడెం ట్రాఫిక్

ఎన్ రాజేంద్ర ప్రసాద్, ఏ. ఎస్.ఐ-1726, జంగారెడ్డిగూడెం కె. రాంబాబు, హెచ్.సి-317, జంగారెడ్డిగూడెం, ఎన్. రమేష్,-2553, జంగారెడ్డిగూడెం,

వి . ాా వ ాా ం జ నే య్ ు ు ల ు , - 8 3 8 , జంగారెడ్డిగూడెంజగదీష్,-1964, జంగారెడ్డిగూడెం.

సి.హెచ్.సత్యనారాయణ, -1290, జంగారెడ్డిగూడెం

మణికంఠ, -1023, జంగారెడ్డిగూడెం .

రవికుమార్, -2508, జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్

# పాఠశాలల్లో నైతిక విలువల బోధన తప్పనిసరి చేయాలి

- ముప్పవరపు వెంకయ్యనాయుడు
- 16-18 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాపై ఆంక్షలు విధించాలి
- బడి ప్రాంగణాల్లో విద్యార్థుల సెల్‌ఫోన్ వాడకాన్ని నిషేధించాలి
- గ్రామీణ సాధికారతతోనే 'వికసిత భారత్ 2047' సాకారం
- స్వర్ణభారత్ ట్రస్ట్ రజతోత్సవాల వేళ మీడియా మిత్రులతో పూర్వ ఉపరాష్ట్రపతి ఇష్టాగోష్ఠి



నెల్లూరు,9 సెప్టెంబర్, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

దేశంలో సాంస్కృతిక, నైతిక విలువలను పరిరక్షించుకోవాల్సిన తక్షణ ఆవశ్యకత ఉందని, అందుకోసం పాఠశాల విద్య నుంచే విద్యార్థులకు 'నైతిక విలువల తరగతులు ( మోరల్ సైన్సెస్ క్లాస్ )' తప్పనిసరి చేయాలని భారత పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రాంగణంలో ట్రస్ట్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వాజ్‌పేయి ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 'ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన ( పి ఎం జి ఎస్ వై )' ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది గ్రామాలకు పక్కా రోడ్ల అనుసంధానం చేయడం తన ప్రజా జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన ఘట్టమని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల గురించి మీడియా మిత్రులు ప్రశ్నించగా... ప్రజాస్వామ్యంలో విధానాల ఆధారంగా విమర్శలు ఉండాలి తప్ప వ్యక్తులపై, కుటుంబాలపై బురదజల్లే వ్యక్తిగత దూషణలు ఉండరాదని పేర్కొన్నారు. సభల్లో, చట్టసభల్లోగౌరవప్రదమైన చర్చలు సాగాలని,నిరసనలకు హద్దులు ఉండాలని, అశ్లీల దూషణలు చేసే ధోరణి మారాలని సూచించారు.సమాజంలో విద్వేషాలు, వ్యక్తిగత దూషణలు, హింసను ప్రేరేపించే రీతిలో సోషల్ మీడియా దుర్వినియోగం కావడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన వెంకయ్యనాయుడు, సోషల్ మీడియా... క్రమంగా"యాంటీ-సోషల్"మీడియాగామారుతోందన్నారు. ఆస్ట్రేలియా తదితర అంతర్జాతీయ దేశాల్లో అమలు చేస్తున్న తరహాలోనే, మన దేశంలోనూ 16 నుంచి 18 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా ఖాతాలు ఉండకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో పిల్లలకు మొబైల్ ఫోన్లు అనుమతించకూడదని, అవసరమైతే సమాచార మార్పిడి కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. భోజనం చేసే సమయంలో, కుటుంబ సభ్యులతో గడిపే సమయంలో పిల్లలకు ఫోన్లు అలవాటు చేయడం వారి మానసిక వికాసానికి గొడ్డలిపెట్టు వంటిదనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. భారతదేశంలో ఇప్పటికీ 55-58% జనాభాగ్రామాల్లోనేనివసిస్తోందన్నశ్రీ వెంకయ్యనాయుడు, గ్రామీణ ప్రాంతాల సాధికారత సాధించకుండా దేశం పూర్తి స్థాయిలో పురోగమించలేదని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర భాయ్ మోదీ సంకల్పించిన 'వికసిత భారత్ 2047' లక్ష్యం చేరాలంటే పల్లెలు ఆకలి, అసమానతలు, అన్యాయం లేని రామరాజ్యంలా వికసించాలన్నారు. ఇదే సంకల్పంతో 2001లో ప్రారంభమైన స్వర్ణభారత్ ట్రస్ట్ నేడు 25 వసంతాల రజతోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్న ఆయన, గ్రామీణ పేదలకు ఉచిత వైద్య శిబిరాలు, నిరుద్యోగ యువతకు సాంకేతిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ, మహిళా సాధికారత వంటి కార్యక్రమాల ద్వారా నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. రాజకీయాల్లో వారసత్వాన్ని తాను ఎన్నడూ ప్రోత్సహించలేదని, అయితే ప్రజాసేవలో మాత్రం యువత, తన కుటుంబ సభ్యులు సేవా వారసత్వాన్ని అందిపుచ్చుకునిట్రస్ట్‌నుమరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ట్రస్ట్‌సభ్యులుపాల్గొన్నారు.అంతకుముందుమీడియామిత్రులతోకలిసిముప్పవరపువెంకయ్యనాయుడు ఆత్మీయ ఉపాహార విందులో పాల్గొన్నారు.

## మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ వివరాలు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 9 :**
మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు 10.9.2026 అనగా గురువారం ఉదయం 10 గంటలకు దుర్గి మండలం, శ్యామరాజుపురం గ్రామంలో జరిగే నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10.30 గంటలకు దుర్గి మండలం, శ్యామరాజుపురం గ్రామంలో నిర్వహించే నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు రెంటచింతల మండలం, మంచికల్లు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభిస్తారు. ఉదయం 11.15 నిమిషాలకు రెంటచింతల మండలం, మంచికల్లు గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణాలకు జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11.30 నిమిషాలకు మంచికల్లు గ్రామంలో నిర్వహించే నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని మాచర్ల శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

## ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్' లో 57 మందికి వైద్య పరీక్షలు



**తూర్పుగోదావరి/ సీతానగరం సెప్టెంబర్ 09/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం 'ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ వి. భవాని, డాక్టర్ ఎమ్. శైలజరాణి శిబిరానికి వచ్చిన 57 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు, ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వీరిలో 11 మందిని 'హైరిస్క్' గర్భిణులుగా గుర్తించి ప్రత్యేక సలహాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. భవాని మాట్లాడుతూ గర్భిణులు నెలకు ఒకసారి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. పోషకాహారంతో పాటు ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, మనస్సు ప్రశాంతంగా ఉంచుకుంటూ తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. సమయానికి మందులు వాడితే తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ వై.ఎస్. రాయుడు, పీహెచ్ఎన్ కె. ఆదిలక్ష్మి, స్టాఫ్ నర్స్ కిరణ్మయి, ఎల్.టి. శిల్ప, ఫార్మాసిస్ట్ నగేష్, ఎం ఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రఘుదేవపురంలో "పొలం పిలుస్తుంది"



**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 09/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక మండల పరిధిలోని రఘుదేవపురం గ్రామంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కోరుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. శ్రీనివాస్, సీతానగరం మండల వ్యవసాయాధికారి ఎ. గౌరీదేవి రైతులతో కలిసి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ-పంట నమోదు, సమగ్ర సస్యరక్షణ, పురుగులు-తెగుళ్ల నివారణ, సమతుల్య ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రతికూల ప్రభావాలను తట్టుకోవడానికి సరైన నీటి యాజమాన్యం, ముందస్తు పంట సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లతో సమావేశం నిర్వహించి యూరియా, డీఏపీల కొరత లేకుండా చూడాలన్నారు. ఏపీఏఐఎంఎస్ పోర్టల్ నిల్వల ప్రకారం విక్రయాలు జరపాలని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు అమ్ముతూ రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు మరియు డీలర్లు పాల్గొన్నారు.


## చించినాడ వంతెనపై కొనసాగుతున్న ఆత్మహత్యల పరంపర



- బ్రిడ్జిపై చెప్పులు సెల్‌ఫోన్ లభ్యం
- గోదావరిలో దూకినట్లు అనుమానం

**దిండి సెప్టెంబర్ 9 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
చించినాడ వంతెనపై మరో విషాద ఘటన చోటుచేసుకుంది. వికాస్ అనే యువకుడు అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. వంతెనపై వికాస్‌కు చెందిన చెప్పులు, సెల్‌ఫోన్ లభించడంతో అతడు గోదావరిలోకి దూకి ఉండవచ్చని బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. వికాస్‌కు వారం రోజుల క్రితమే వివాహం జరిగినట్లు సమాచారం. అయితే తాజాగా అతడు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు గురయ్యారు. వంతెనపై అతని చెప్పులు, సెల్‌ఫోన్ కనిపించడంతో గోదావరిలో గాలింపు చేపట్టాలని పోలీసులను ఆశ్రయించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వికాస్ ఆచూకీ కోసం గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఆత్మహత్యల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలనే డిమాండ్ చించినాడ వంతెనపై గత పది రోజుల్లో 7 మంది గోదావరిలో దూకి బలవన్ మరణానికి పాల్పడినట్లు సమాచారం ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో వంతెనపై ఆత్మహత్యల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

## డీజే నిర్వాహకులు నిబంధనలు కచ్చితంగా పాటించాలి: ఎస్సై టి. సుధీర్



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 9 ద్వారకాతిరుమల**
రానున్న వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేలా ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ద్వారకాతిరుమల మండల కేంద్రంలోని డీజే సౌండ్ సిస్టం నిర్వాహకులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ఎస్సై టి. సుధీర్ దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పండుగ వేళల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట చర్యలు ఉంటాయని హెచ్చరించారు. శబ్ద కాలుష్య నియంత్రణ చట్టాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, డెసిబుల్స్ పరిమితికి మించి హై వాల్యూమ్‌తో డీజేలు మోగించడం నిషిద్ధమన్నారు. రాత్రి వేళల్లో లౌడ్‌స్పీకర్ల వినియోగంపై ఉన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను నిర్వాహకులు విధిగా పాటించాలని స్పష్టం చేశారు.గణేష్ పందిళ్ల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు పోలీసు శాఖ నుంచి ముందస్తు అనుమతులు పొందాలని సూచించారు. ఊరేగింపులు మరియు నిమజ్జన కార్యక్రమాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసేందుకు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. పండుగను మతసామరస్యం, ప్రశాంతత ఉట్టిపడేలా విజయవంతం చేయడంలో డీజే నిర్వాహకుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.

## గుడివాడలో మున్సిపల్ ఎన్నికలు 100% జరుగుతాయి. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు: టిడిపి నేతలులి

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.09.**
పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు ప్రెస్ మీట్...ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ఎన్నికల అడ్డంకుల తొలగింపునకు ప్రయత్నాలు...ఎన్నికల వరకు రాజకీయ విభేదాలు పక్కనపెట్టిఅభివృద్ధికిప్రతిపక్షంసహకరించాలి...
ఎన్నికలు వచ్చినప్పుడు ఎవరి రాజకీయాలు వారు చూసుకుందాం....కోర్టు కేసులు, ఇతర అడ్డంకుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి...గుడివాడకు జరుగుతున్న నష్టంపై సీఎం చంద్రబాబు దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారువిలీన గ్రామాలతో కలిపి 48 వార్డులతో మెరుగైన పాలన, మౌలిక వసతులు అందుతాయిగుడివాడ టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ మున్సిపల్ ఎన్నికలు, పట్టణ అభివృద్ధి, నిలిచిపోయిన నిధులపై పట్టణ టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, సీనియర్ నాయకులు లింగం ప్రసాద్, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, పార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, గడ్డం ప్రకాష్ దాస్, తదితర నేతలు మాట్లాడారు.గుడివాడలో మున్సిపల్ ఎన్నికలు వంద శాతం జరుగుతాయని, ఎన్నికలకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ఎన్నికలకు ఉన్న అడ్డంకులను తొలగించి ఎన్నికలు జరిగేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.
ఎన్నికలు వచ్చినప్పుడు ఎవరి రాజకీయాలు వారు చూసుకుందామని, కానీ ఎన్నికలు జరిగే వరకు గుడివాడ అభివృద్ధికి ప్రతిపక్ష పార్టీ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అభివృద్ధి విషయంలో



రాజకీయ విభేదాలను పక్కన పెట్టాలని కోరారు.ఎన్నికలు లేకపోవడంతో గుడివాడకు రావాల్సిన అభివృద్ధి నిధులు నిలిచిపోతున్నాయని నాయకులు తెలిపారు.
ఈ పరిస్థితి ఇకపై కొనసాగకూడదని, గుడివాడకు రావాల్సిన నిధులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చి అభివృద్ధి పనులు వేగవంతం కావాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషి చేస్తున్నారని తెలిపారు.
మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఉన్న కోర్టు కేసులు, ఇతర అడ్డంకుల పరిష్కారంపై దృష్టి సారించడంతో పాటు, ఎన్నికలు లేకపోవడం వల్ల గుడివాడకు జరుగుతున్న నష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఎమ్మెల్యే రాము తీసుకువెళ్లారని చెప్పారు.
విలీన గ్రామాలను కలుపుకుని 48 వార్డులతో మున్సిపల్ వ్యవస్థ ముందుకు వెళితే గుడివాడ మరింత అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలకు మెరుగైన పాలన, మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని నాయకులు అన్నారు.
గుడివాడ ప్రజలకు ఒకటే విజ్ఞప్తి.. మున్సిపల్ ఎన్నికలు 100 శాతం జరుగుతాయనీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తాం అని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు.
మార్పు లేని గుడివాడను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతూ ఎన్నికల్లో పోటీ చేసిన వెనిగండ్ల రామును ప్రజలు ఆశీర్వదించారని తెలిపారు. అన్న ఎన్టీఆర్ పురిటిగడ్డ గుడివాడను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఎమ్మెల్యే రాము నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు.
రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తోందని అన్నారు. టీడీపీకి మేనిఫెస్టో పవిత్ర గ్రంథంతో సమానమని, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే తమ పార్టీ విధానమని పేర్కొన్నారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. వారి స్ఫూర్తితో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడ అభివృద్ధికి పనిచేస్తున్నారని అన్నారు.మీడియా సమావేశంలో సీనియర్ టిడిపి నాయకులువికంచర్ల సుధాకర్, పంచమర్తి శ్రీనివాసరావు, పెద్ది వీరభద్రరావు, షేక్ జానీ, పోలాసి ఉమా,సయ్యద్ జబీన్, కోడూరి ప్రభు,మల్లికా బేగం, ఆస్మా, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ధరల పెంపుకు వ్యతిరేకంగా సీపీఐ సమరం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో సామాన్యుడి జీవితం భారం..
- ప్రజలపై భారాలు మోపొద్దు..
- ధరలను నియంత్రించి ప్రజలకు తక్షణ ఉపశమనం కల్పించాలి సీపీఐ డిమాండ్..

**నెల్లూరు, సెప్టెంబర్ 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
గూడూరు టవర్ క్లాక్ వద్ద ధర్నా నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్‌లో ధర్నాబుధవారం నిర్వహించారు.పెరుగుతున్న ధరలతో సామాన్య, మధ్యతరగతికుటుంబా
లపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా మాట్లాడుతూ బీజేపీ నాయకులు భారతదేశ ప్రతిపౌరుని ఖాతాలో రూ. 15 లక్షలు జమ చేస్తామని, నల్ల ధనాన్ని బయటకు తీస్తామని, ప్రతి





ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీలిచ్చి పేద ప్రజలను మోసం చేసి అధికారందక్కించుకున్నారన్నారు. మూడు సార్లు అధికారంలోకి వచ్చినా పేదప్రజలనుపట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఓ వైపు పన్నులపేరుతో మరో వైపు ధరల పెరుగుదలతో పేద సామాన్య ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు.
ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, సామాన్యులకు నిత్యావసర సరుకులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ కన్వీనర్ సునీల్ యాదాల మాట్లాడుతూ బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్‌అనిచెప్పుకుంటోందన్నారు. అది తుప్పు పట్టిన ఇంజన్ అని ఏద్దేవా చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో తీవ్రంగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో కుటుంబాల నెలవారీ బడ్జెట్‌లుతారుమారవుతున్నాయన్నారు.నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించాలని, ప్రజలపై అదనపు భారాలను మోపే విధానాలనుఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధర తగ్గినప్పటికీ పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలను అమాంతంపెంచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో
సీపీఐ నాయకులు గుండాల రమేష్, మున్సిపల్ యూనియన్ నాయకులు రాఘవయ్య, బీకేఎంయూ నియోజకవర్గ కార్యదర్శి నందవనం శ్రీనివాసమూర్తి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, రిజ్వాన్, ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టును ప్రజలు ముక్తకంఠముతో ఖండించారు జడ్పీటిసి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 9 :**
తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన ఘటన బాధాకరమని జెడ్పీటీసీ సభ్యుడు అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి అన్నారు. రాజంపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
మూడు సంవత్సరాల క్రితం జరిగిన చంద్రబాబు నాయుడు అరెస్టు ఘటనను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రజా జీవితంలో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడిని అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేయడం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగాతీవ్ర ఆందోళనకు దారితీసిందన్నారు. చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారన్న విషయం తెలిసిన వెంటనే టీడీపీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారని పేర్కొన్నారు.





చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, నాయకులను తీవ్రంగా కలచివేశాయని ముద్దుకృష్ణారెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకుల పట్ల వ్యవహరించే తీరు ఎంతో కీలకమని, చట్టపరమైన ప్రక్రియలను గౌరవిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడుపై నమోదైన కేసులు, ఆయన అరెస్టు వ్యవహారంపై అప్పట్లో టీడీపీ శ్రేణులు తీవ్రంగా స్పందించాయని తెలిపారు. ఆ సమయంలో పార్టీ అధినేతకు అండగా రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు నిలిచారని, ప్రజలు కూడా సంఘీభావం తెలిపారని అన్నారు. ఆ ఘటనను టీడీపీ శ్రేణులు ఎప్పటికీ మరిచిపోలేవని పేర్కొన్నారు.
టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుంకేసుల భాష, సాలా బాద్ బుజ్జి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంచికల్లు గ్రామానికి రానున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 9;**
మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు 10.9.2026 అనగా గురువారం మంచికల్లు గ్రామానికి రానున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో, రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం మరియు ప్రభుత్వ హైస్కూల్ లోని నూతన అదనపు గదులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు గోగుల వెంకట్రామిరెడ్డి తెలిపారు. కావున గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా కోరుకుంటున్నానని వెంకట్రామిరెడ్డి తెలియజేశారు.



జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు.



గోగుల వెంకట్రామిరెడ్డి, మంచికల్లు గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు.

# సామాజిక శంఖారావం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన.

**నెల్లూరు, సెప్టెంబర్ 9, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

సామాజిక శంఖారావం ఆధ్వర్యంలో బుధవారం రోజు గూడూరు ఆర్డిఓ కార్యాలయం ఎదుట కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్)మరియు వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ప్రజా సంఘాలు గూడూరు చుట్టుపక్కల గ్రామాల్లో దళితవాడలు, గిరిజన కాలనీల లో నివసించే ప్రాంతాల ప్రజల సమస్యలు పరిష్కరించాలంటూ కోరుతూ నిరసన చేపట్టడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏడవ తేదీ నుండి 16వ తేదీ వరకు కొత్త పెన్షన్ దారుల ఆన్ లైన్ చేసుకోవాలని ప్రకటించడం జరిగిందన్నారు. సమయం చాలా తక్కువగా ఉన్నందున

కుల,ఆదాయం సర్టిఫికెట్ ఇతర సర్టిఫికెట్లు అవసరం అవి ఇవ్వడానికి రెవెన్యూ అధికారులు రెండు మూడు రోజులు పడుతుందని చెబుతుండడంతో సమయం చాలా తక్కువగా ఉండటం వల్ల రెవెన్యూ అధికారులు కొత్త పెన్షన్ దారులకు ఇబ్బందులు కలిగించకుండా త్వరగా కులం ఆదాయం సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. ఆన్




లైన్ లో సర్వర్లు సరిగా పనిచేయకపోవడంతో ప్రభుత్వం ఆన్ లైన్ గడువు పెంచాలని వారు డిమాండ్ చేశారు. మరియు భూ సమస్యలు గ్రామాల్లో పరిష్కారానికి నోచుకోక చాలా సంవత్సరాలు తరబడి ఆగిపోయి ఉన్నాయని, అలాగే స్మశానాలకు దారులు ఆక్రమణలకు గురి అయ్యాయని,ప్రహరీ గోడలు, ఒకగది మంచినీటి బోర్లు ఏర్పాటు చేయాలని, అలాగే దళిత,గిరిజన కాలనీ లలో వీధిలైట్లు,సిమెంట్ రోడ్లు, సైడు కాలువలు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ని అభివృద్ధి చేసి ప్రజలకు అన్ని వసతులు అందుబాటులోకి తేవాలని, గూడూరు ఒకటో పట్టణం నుండి రెండో పట్టణం నాకు కలుపు ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఎంతో కాలంగా అయి ఉందని వెంటనే పూర్తి చేయాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనము డి.ఎన్.ఆర్ కమ్యూనిటీ హాల్ పక్కన శంకుస్థాపన చేసి చాలా కాలమైందని దాన్ని వెంటనే పూర్తి చేయాలని, ఏడవ వార్డు అశోక్ నగర్ లో ఉన్న రీడింగ్ రూమును వెంటనే తెరిపించే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏ.వో కి వినతి పత్రం సమర్పిం చారు .ఈ కార్యక్రమంలో ఏ.పీ వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు జోగి. శివకుమార్,కేవీపీఎస్ అధ్యక్ష,కార్యదర్శులు అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య,సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు పామంజి మణి,బి.వి. రమణయ్య,బి.చంద్రయ్య, జక్కా వెంకయ్య శ్రామిక నగర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు.. రాజకీయ చరిత్రలో బ్లాక్‌డే

**- అక్రమ అరెస్టును ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించారు**
**- టీడీపీ సీనియర్ నాయకుడు వెంకట నరసయ్య**

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబరు 9 :**

మూడేళ్ల క్రితం అప్పటి ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసిన ఘటన భారత రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోయిందని రాష్ట్ర మాజీ డైరెక్టర్ టీడీపీ సీనియర్ నాయకుడు కొమరా వెంకట నరసయ్య పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా దేశంలోని వందలాది నగరాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా 89 దేశాల్లోని తెలుగు ప్రజలు స్వచ్ఛందంగా ఆందోళనలు చేపట్టారని తెలిపారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకపోయినప్పటికీ చంద్రబాబును అరెస్టు చేయడం చట్టపరమైన నిబంధనలకు, పోలీసు మాన్యువల్‌కు విరుద్ధమని ఆయన ఆరోపించారు. అప్పటి డీఐజీ కొల్లి రఘురాం రెడ్డి వ్యవహరించిన తీరు న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందని విమర్శించారు. చంద్రబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో 53 రోజులపాటు నిర్బంధించడం రాజకీయ



కక్షసాధింపులో భాగమేనని ఆరోపించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో రాయలసీమలో ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా చిత్తూరు జిల్లా అంగళ్లలో చంద్రబాబు బస్సు యాత్ర సందర్భంగా జరిగిన రాళ్లదాడి ఘటనను ప్రజలు మరిచిపోలేరని వెంకట నరసయ్య అన్నారు. చంద్రబాబు పర్యటనపై రాళ్లదాడి జరిగిన సమయంలో స్థానికంగా ప్రభావం కలిగినకొందరు నాయకులు దాడిని అడ్డుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. అదే సమయంలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తన అనుచరులతో కలిసి దాడినిఎదుర్కొని,తానుకూడా గాయాలపాలయ్యారని తెలిపారు. చంద్రబాబుపై జరిగిన దాడిని ధైర్యంగా ఎదుర్కొన్న తీరు టీడీపీ శ్రేణుల్లో, అభిమానుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.

ప్రజా తీర్పుతోనే రాజకీయ సమాధానం అని,గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలపై ప్రజలు ఎన్నికల ద్వారా తమ తీర్పును ఇచ్చారని వెంకట నరసయ్య అన్నారు. రాజకీయ కక్షసాధింపులకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదని, ప్రజా తీర్పే అంతిమమని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టు సమయంలో రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, విదేశాల్లో వ్యక్తమైన ప్రజా నిరసనలు ఆయనపై ఉన్న ప్రజాభిమానానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా మండల టీడీపీ సీనియర్ నాయకుడు ఉన్నం కిరణ్‌కుమార్, రాజంపేట పార్లమెంటు పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు పుత్త రామచంద్రయ్య, భగవాన్ సహాయరెడ్డి, రాష్ట్ర ఆర్ఎంపీల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ శివకుమార్, పార్లమెంటు పార్టీ మాజీ కార్యదర్శి కటితం రామ్మోహన్‌నాయుడు, ఒంటిమిట్ట మండల నాయకులు గంగపేరు కృష్ణారెడ్డి, పసుపులేటి మల్లికార్జున, యువ నాయకులు వినోద్‌రెడ్డి, రాశిపల్లె టీడీపీ నాయకులు మౌలాలి, సాలాబాద్ కృష్ణారెడ్డి, గుర్రంకొండ శ్రీనివాసులు, మఠం రాజు, సీనాయకుడు ఈగల తిరుపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు ఓటర్ల జాబితా ప్రచురణ

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.09.**

మండలంలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నియమావళి ప్రకారం ఓటర్ల జాబితాను ఈ నెల 11వ తేదీ వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రచురించడం జరుగుతుందని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నోటీసు బోర్డులో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. సంబంధిత ఓటర్లు తమ పేర్లు, వివరాలను పరిశీలించుకోవాలని ఆయన సూచించారు.

ఓటర్ల జాబితాకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు అవసరమైతే, ఎన్నికల నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులను సంప్రదించి నిర్ణీత గడువులోగా తెలియజేయాలని ఇమ్రాన్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు సహకరించాలని ఆయన కోరారు.



# దేశ వ్యాప్తంగా రేపట్నించి బ్యాంకింగ్ సేవలకు అంతరాయం.

## బ్యాంకు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో రేపట్నించి సమ్మె



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.09.**

బ్యాంకు ఖాతాదారులు తమ లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవాలని కెనరాబ్యాంక్ ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకుడు, గుడివాడ బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ సెక్రటరీ చిలుములఅభయఆంజనేయ స్వామి హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం నుంచి దేశ వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆల్ ఇండియా బ్యాంక్ సమ్మె నిర్వహించబడుతున్న నేపథ్యంలో బ్యాంకింగ్ సేవలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సెప్టెంబర్ 12న రెండవ శనివారం, సెప్టెంబర్ 13న ఆదివారం, సెప్టెంబర్ 14న వినాయక చవితి సందర్భంగా బ్యాంకులకు సెలవు ఉంటుందన్నారు. దీనితో సెప్టెంబర్ 11నుంచి 14వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజులు బ్యాంకులు మూతబడనున్నాయని చెప్పారు. కావున ఖాతాదారులు నగదు జమ, నగదు ఉపసంహరణ, చెక్కులు, ఇతర ముఖ్యమైన బ్యాంకింగ్ లావాదేవీలను సెప్టెంబర్ 10వ తేదీనేపూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు ముందస్తుగా తమ బ్యాంకింగ్ అవసరాలను పూర్తి చేసుకుని అసౌకర్యాన్ని నివారించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

# లక్కిరెడ్డిపల్లిలో టీడీపీ నూతన కార్యాలయం ప్రారంభం

## ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా పార్టీ కార్యాలయం: మదన్‌మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 9**

లక్కిరెడ్డిపల్లి: జాతీయ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పాత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో లక్కిరెడ్డిపల్లి మండలంలో నూతన టీడీపీ కార్యాలయాన్ని బుధవారం మండల అధ్యక్షుడు యనమల మదన్‌మోహన్ ప్రారంభించారు. రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఆయన సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా మదన్‌మోహన్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతన పార్టీ కార్యాలయం పనిచేస్తుందని అన్నారు. మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను స్వీకరించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు కార్యాలయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి సేపినాయక్, మాజీ జెడ్పిటిసి అంబాబట్టుని రెడ్డయ్య, దేవనాథరెడ్డి, లక్కిరెడ్డిపల్లి ఓబులేష్ గురు స్వామి రమణ కావలి ఆంజనేయులు, వెంకటరామరాజు, రమ్య రాయల్,కావలి కిరణ్, జగిలి సతీష్, చింతకుంటపల్లి బాబు మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్, ధన కుమార్ పాలే రెడ్డయ్య టిడిపి మండల నాయకులతో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు మండిపల్లి అభిమానులు భారీగా పాల్గొన్నారు





# వైసీపీ యువజన విభాగం కార్యదర్శి చనిపోతే రాని నాయకుడు.. రాష్ట్రానికి ఏం మేలు చేస్తాడు : నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 9;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలంలోని రెంటాల గ్రామంలో 33 రోజుల క్రితం వైసీపీ వాళ్ళ చేతిలో చనిపోయిన వైసీపీ యువజన విభాగం కార్యదర్శి నవులూరి చెన్నారెడ్డి కుటుంబాన్ని పరామర్శించటానికి రాని నాయకుడు.. రాష్ట్రానికి ఏం మేలు చేస్తాడు అని చెన్నారెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి అన్న కొడుకు మరియు అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి జగన్మోహన్ రెడ్డి ని ఉద్దేశించి అన్నారు. చెన్నారెడ్డి చనిపోయి నేటికి 33 రోజులవుతున్న కనీసం కుటుంబానికి సానుభూతి తెలిపేందుకు కూడా రాలేదు. అంటే తన కార్యకర్తలపై ఎంత ప్రేమ ఉందో ఇట్టే తెలిసిపోతుంది అని శివారెడ్డి అన్నారు. దీనిని బట్టి వైసీపీ పార్టీ కార్యకర్తలకు ఎంత విలువ ఇస్తుందో తెలిసిపోయింది అని తెలిపారు.



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# ఉత్తమ ఉపాధ్యాయిని విజయ పద్మ ని అభినందించిన వెల్దుర్తి ఎంఈఓ ఖాసీం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 09;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని మండల కేంద్రమైన వెల్దుర్తి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవ శాస్త్ర ఉపాధ్యాయురాలిగా గత 26 సంవత్సరాలుగా ఉపాధ్యాయినిగా అంకితభావంతో సేవలందిస్తున్న మాడెబోయిన విజయ పద్మ పల్నాడు జిల్లా యంత్రాంగం ప్రతిష్టాత్మక జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు ను ప్రధానం చేసిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెల్దుర్తి మండల విద్యాశాఖ అధికారి ఖాసీం పాల్గొని అభినందించారు. విద్యార్థులకు జీవశాస్త్రాన్ని సులభంగా అర్థమయ్యేలా బోధించడంలో ఆమె చేస్తున్న విశిష్ట కృషిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పూర్ణ చంద్రరావు, జీవిశెట్టి శ్రీను,పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి తాళం పగలగొట్టి చోరీ.. నిందితుడి అరెస్ట్

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 9 ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమల మండలంలోని జి.కొత్తపల్లిలో ఇంటి తాళం పగలగొట్టి బంగారం, నగదు చోరీ చేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.గ్రామానికి చెందిన కాసాని రామారావు తన చిన్నల్లుడి అనారోగ్యంతో ఈ నెల 3న పోతినీడిపాలెం వెళ్లారు. తిరిగి 7న ఉదయం ఇంటికి వచ్చి చూడగా తాళాలు పగలగొట్టి బీరువాలోని జత చెవి దిద్దులు, రూ.50 వేలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్ దర్యాప్తు చేపట్టారు. కామవరపుకోట మండలం రావికంపాడుకు చెందిన యడ్లపల్లి హేమంత్ ను అదుపులోకి తీసుకుని 10 గ్రాముల బంగారం, స్ప్లెండర్ బైక్ స్వాధీనం చేసుకున్నారు.



# పల్లెల్లో స్వచ్ఛపదంతో ప్రజారోగ్యం







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.09.**

మండలంలోని గ్రామాల్లో నిర్వహించే స్వచ్ఛపదం ప్రజారోగ్యానికి దోహదపడుతుందని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు. మండలంలోని వడ్లమన్నాడు, గుడ్లవల్లేరు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన స్వచ్ఛపదం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో స్వచ్ఛపదంపై గ్రామ పంచాయతి కార్యదర్శుల పని తీరును ఆయన పరిశీలించారు. మొక్కలను నాటిన ఆయన స్వయంగా పారిశుధ్య పనుల్లో పాల్గొని అందర్నీ ఆకట్టుకున్నారు. మండలంలో ప్రతి బుధవారం నిర్వహించే స్వచ్ఛపదం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని ఎంపీడీఓ ఇమ్రాన్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితి కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, లోహిత, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంపీ కేశినేనిని కలిసిన సీఎల్ వెంకట్రావు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.09.**

విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్నిని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ సీఎల్ వెంకట్రావు మర్యాద పూర్వకంగా కలిశారు. కేశినేనితో ఉమ్మడి జిల్లాలో కూటమి ప్రభుత్వ అభివద్ధి పనులపై డాక్టర్ సీఎల్ ముచ్చటించారు. డాక్టర్ సీఎల్‌తో పాటు బల్లవరపు పాపయ్య ఉన్నారు.

# లంచం తీసుకొంటు ఉండగా జూనియర్ అసిస్టెంట్ అరెస్ట్ చేసిన ఏ. సి.బి

**జనసముద్రం న్యూస్ ,సెప్టెంబర్.09.**

ఏలూరు లోని అవినీతి నిరోధక శాఖ అధికారులు జడ్పీ సీఈఓ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ ను వలవేసి బుధవారం సాయంత్రం పట్టుకున్నారు. మాతంగి పవిత్రన్ జడ్పి సి.ఈఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు.ఒక పని నిమిత్తం 5000 రూపాయలు లంచం డిమాండ్ చేయగా, బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు ఏసీబీ డిఎస్పి కృష్ణారావు ఆయన సిబ్బందితో కలిసి బుధవారం సాయంత్రం వలవేసి పట్టుకున్నారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram